ఆయుర్వేదాచార్య
శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రిగారి
పూర్ణచంద్రోదయం
తులం 1-కి రు. 20-0-0
(బంగారు భస్మం విడిగా యివ్వబడును.)
వసంతకుసుమాకరం
తులం 1 కి రు. 25/- 800 విధములగు
ఆయుర్వేదౌషధములు దొరకును.
ఆంధ్రరత్న ఆయుర్వేదనిలయం,
బ్రాడీపేట — గుంటూరు.

ఆంధ్రపత్రిక.

316811

అమ్మకము
పంపులు, పంపింగుసెట్టులు, మోటారులు, బెల్టింగులు, పిండిమరలు, కాఫీరోస్టరులు, గ్రైండరులు అమ్మకమునకు సిద్ధంగా వున్నవి.
నేషనల్ ఇంజనీరింగ్ కంపెనీ,
ఎస్ప్లనేడ్, మద్రాసు 1.

The Andhra Patrika, Madras, } Regd No. 1118, Vol. 34 No. 35 SATURDAY 10th May 1947 వెల ఒకఅణా {Founder: K. Nageswara Rao

భారతదేశ వ్యవహార నిపుణులతో బ్రిటిష్‌ప్రధాని సంప్రతింపులు

విభజనజరిగే పక్షంలో కథియవార్, గుజరాత్ సంస్థానాల యూనియన్

బరోడా దివాన్ సర్ బి. యల్. మిత్తర్ కొత్తపథకం

రాజ్యాంగపరిషత్తులో పాల్గొనుటకు మరికొన్ని సంస్థానాల నిర్ణయం

భారతదేశ విభజనము తప్పదేమోనని తెలిసేసరికి బరోడా సంస్థాన దివాన్ బి. యల్. మిత్తర్ గుజరాత్, కథియవాడు సంస్థానాలను అన్నిటినీ ఏకముచేసి బరోడాతోచేర్చి ఒక "యూనిట్"గా చేయడానికి ఒక పథకము కుదిర్చినాడు.

భారతదేశ పశ్చిమ భాగానికిన్నీ మధ్యభాగానికిన్నీ, సంబంధించిన ఇరవైతొమ్మిది సంస్థానాల సంస్థానాధీశులున్నూ వారి మంత్రులున్నూ మూడురోజులుగా బాంబాయిలో సమావేశము అయి ఒక కాన్ఫెడరేషన్ రాజ్యాంగవిధానాన్ని గురించి చర్చిస్తున్నారు.

ధవళగిరి ప్రభుత్వమువారు వెంటనే సంస్కరణలను అమలు పరచవలెనని ధవళగిరి ప్రజాపరిషత్తువారు తీర్మానించారు.

మైసూరురాజ్యము రాజ్యాంగపరిషత్తులో చేరవలెనని, మైసూర్ సంస్థానములో బాధ్యతాయుత ప్రభుత్వము నెలకొల్పవలెనని సంస్థాన కాంగ్రెసువారు గట్టి పట్టువలతో ఉన్నారు.

బరోడా మే 8: గుజరాత్ సంస్థానాలనూ, కథియవార్ సంస్థానాలనూచేర్చి ఒక సంస్థగాచేసి అన్నిటికీ బరోడాను రాజధాని నగరముగా చేయడానికి ఒక తాత్కాలికపథకాన్ని తాను కుదిర్చినట్లు బరోడా సంస్థాన దివాన్ సర్ బి. యల్. మిత్తర్ ఈరోజున వెల్లడి చేసినారు. భారతదేశాన్ని విభజించడానికి బ్రిటిషు ప్రభుత్వమువారు నిశ్చయించినట్లుగా తెలియగానే ఈ పథకాన్ని ఆలోచించినట్లుగా బి. యల్. మిత్తర్ యీరోజున చెప్పినాడు.

ఈ యీసంస్థానాలలో భాషయున్నూ జాతియున్నూ సంస్కారమున్నూ ఒక్కటేఅయిందుచేత వీరు అందరున్నూ ఐచ్ఛికముగా ఈ యూనియన్‌లో చేరవలెను.

భారతదేశాన్ని విభజించినప్పటికిన్నీ ఇప్పుడు రాజ్యాంగపరిషత్తు చేస్తున్న పని వ్యర్థముకాదు. బ్రిటిషుమంత్రివర్గపథకములో చెప్పియున్న "ఏ" సెక్షన్‌లో ఉండే భారతదేశ యూనియన్‌కు అదంతా పనికి వస్తుంది. అనేక ఫెడరేటింగుస్టేటులున్నూ, పంజాబు బెంగాలు రాష్ట్రాలలో కొన్ని భాగాలున్నూ పాకిస్తాన్‌లోకి పోకపోవచ్చును.

పశ్చిమసంస్థానాలసభ

బొంబాయి, మే 8: భారతదేశ పశ్చిమభాగానికి, మధ్యభాగానికీసంబంధించిన 29 సంస్థానాల సంస్థానాధీశ్వరులున్నూ, వారి మంత్రులున్నూ యిక్కడ మూడు

2 వ పేజీ చూడుడు

ప్రపంచశాంతి

అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ విశ్వాసం

వాషింగ్టన్, మే 8: ఇంతవరకూ ప్రపంచంలో శాంతి యేవిధంగాను పరిపూర్ణంగా సాధించబడలేదని నా అభిప్రాయం కాని ప్రపంచం యీనాడు దేనికో పరితపిస్తున్నదో ఆశాంతి లభ్యంకాగలదనీ, సుస్థిరరాజ్య సమితి ఆచరణయోగ్యమైన ప్రణాళికను నిర్మించగలదని నాకనమ్మకం" అని అమెరికా అధ్యక్షుడు ట్రూమన్, ఇవాళ పత్రికా విలేఖరుల సమావేశంలో అన్నాడు.

ప్రపంచంలో శాంతి సంపూర్ణంగా యేర్పడినప్పుడు వాటికన్ నగరంలోని తన ప్రత్యేక రాయబారి మైకెల్ టైలర్‌ను స్వదేశానికి పిలిపిస్తానని ట్రూమన్ అన్నాడు.

జర్మనీపై విజయాన్ని సాధించినట్లు 1945 మే 8 నేదీనతాను ప్రకటించినప్పటినుంచి మొదలుకొని యీ 2 సం॥లలో జరిగినవాటిని స్పష్టంగా జేబుకూ యీ 2 సంవత్సరాలలోను అమెరికా అనేక ప్రతిబంధకాల నెదుర్కొని వాటిని జయప్రదంగా అధిగమించగలిగిందనీ, ఇక ముందుగూడా అలాంటి ప్రతిబంధకాలను అమెరికా జయప్రదంగా ఎదుర్కొనగలదని తాను విశ్వసిస్తున్నట్లు ట్రూమన్ తెలియజేశాడు.

అమృత్సర్‌లో బాంబు ప్రేలుళ్లు

అమృత్‌సర్, మే 7: ఇవాళ అమృత్‌సర్‌లో రెండుచోట్ల బాంబులు పేయడం జరిగింది. బాంబుప్రేలడంవల్ల గాయపడిన ఒకడు దోమిలాను ఆసుపత్రిలో మరణించాడు. భాబ్‌ఖిట్టింకాన్‌లో కత్తిపోటు తిన్న ఒక గృహస్థుడు సివిల్ ఆసుపత్రిలో చేర్చబడ్డాడు.

జిన్నాగారి దేశవిభజనప్రతిపాదనలపై బ్రిటిష్‌మంత్రుల చర్చలు

భారతభవిష్యత్తు గురించి వచ్చేవారం అధికార ప్రకటన

లండన్, మే 8: ప్రధానమంత్రి క్లెమెంట్ అట్లీ తన మంత్రివర్గంలోని భారతదేశ వ్యవహార ప్రవీణులనూ, జనరల్ లార్డ్ ఇస్మేను, అతని సహచరులనూ మళ్లీ నేటిరాత్రి కూడా సమావేశపరచాడు. సమావేశం గతరాత్రిలాగానే నిన్నటిరాత్రి కూడా అత్యంత రహస్యంగా జరిగింది. సమావేశంలో చర్చించిన విషయాలను గాని, కార్యక్రమాన్ని గాని అధికారరీత్యా ఎవ్వరూ సూచనప్రాయంగానైనా వెల్లడించలేదు.

వైస్రాయి వివేదికపై మంత్రివర్గంయొక్క అభిప్రాయాలు ఎలాఉన్నదీ, దానిమీద వారేమిచెప్పేదీ తెలుసుకొని రాజప్రతినిధి వంపిన దౌత్యం న్యూఢిల్లీకి మళ్లీ తిరిగివచ్చేవరకూ, బ్రిటిష్ ప్రభుత్వం తన ఈ మౌనవ్రతాన్ని విరమించకపోవచ్చునని. ఇక్కడి రాజకీయవర్గాలు సర్వసామాన్యంగా అభిప్రాయపడుతున్నవి.

బ్రిటిష్ ప్రభుత్వ అధికారదత్తతకు ఉపోద్ఘాతంగా దేశవిభజన చేయడం అగత్యమని నిర్ధారించుకున్నదా లేక అమాత్యత్రయవధకమే తరబోపాయమని ఇప్పటికీ విశ్వసిస్తున్నదా అన్న విషయం. లార్డ్ ఇస్మే ప్రభృతులు న్యూఢిల్లీకి చేరుకున్న కొద్దిరోజుల్లోనే వెల్లడి కాగలదని రాజకీయజ్ఞులు విశ్వసిస్తున్నారు. (రాయిటర్)

జిన్నాగారి ప్రతిపాదన

లండన్, మే 8: భారతదేశ వ్యవహారాలను పరిశీలిస్తున్న బ్రిటిషు మంత్రివర్గ ఉపసంఘంతో తాను జరిపిన తొలి సమావేశమందు లార్డు ఇస్మే భారతదేశ విభజనకై మహమ్మదాలీ జిన్నాగారు సూచించిన కొన్ని నిర్దిష్ట ప్రతిపాదనలను దాఖలు చేశాడని నేడు తెలియవచ్చింది.

బ్రిటిషుప్రభుత్వం తమకు సుముఖంగా 'తీర్పు' చెప్పి పాకిస్తాన్‌ను ఏర్పాటుచేసే పక్షంలో, తమ రాజ్యం బ్రిటిషు కామన్వెల్తులో సభ్యురాలుగా ఉండిపోగలదని ఈ ప్రతిపాదనలలో బ్రిటిషు ప్రభుత్వానికి అసందిగ్ధంగా హామీ ఇవ్వబడినదట. సూత్రప్రాయంగా ఇంకా మరికొన్ని విషయాలలోకూడా హామీ యివ్వబడినదని తెలుస్తున్నది.

పాకిస్తాన్ స్థాపనతోబాటు, కరాచీ రేవుపట్టణాలను ఉమ్మడి రేవు పట్టణాలుగా (ఫ్రీపోర్టు) ఏర్పాటుచేయవలెనని కూడా ఈ ప్రతిపాదనలలో సూచించినట్లు తెలుస్తున్నది. బ్రిటిషు మంత్రివర్గము యొక్క ఉపసంఘం ఈ ప్రతిపాదనలను "తగినంత శ్రద్ధగా" పరిశీలించింది. అయితే ఏ విషయంలోనైనా అంత్యనిర్ణయం మంత్రివర్గ సభ్యులందరూ కలిసి చేయవలసి ఉంటుందనీ, కాబట్టి ప్రస్తుతం మంత్రివర్గ ఉపసంఘం అభిప్రాయం ఎలా ఉన్నా, చివరకు ఈ ప్రతిపాదనలను తోసివేయడమే జరుగుతుందనీ ఒకరు అన్నారు. బ్రిటన్ విదేశాలకు ఇవ్వదేలిన స్టెర్లింగ్ బాకీలలో కొంత భాగాన్ని రద్దుచేయడం అవసరమని ఖజానా శాఖా మంత్రి కావించిన ప్రకటననుబట్టి, ఈ ప్రతిపాదనల విషయంలో మంత్రివర్గ వైఖరి ఎలా ఉండేదీ మనం కొంతవరకూ ఊహించుకోవచ్చును. కాంగ్రెసుపార్టీకి తగిన సమాధానం చెప్పాలనే డాల్టన్, ఈ ప్రకటన చేశాడని అందరూ గుర్తించారు. స్టెర్లింగ్ బుణాలను తగ్గించడంవల్ల ముఖ్యంగా దెబ్బతినేది కాంగ్రెసు అనుయాయులే. కాబట్టి ఆర్థికరంగంలో కలిగే ఈ నష్టంవారడి రాజకీయరంగంలో నైనా తీర్చి కాంగ్రెసువారిని ఉపశమింపజేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం ప్రయత్నించవచ్చునని విశ్వసించడమాత్రమే మిగిలి ఉన్నది. అమాత్యత్రయ పథకాన్ని కాంగ్రెసు ఆమోదించి ఉన్నది గనుగ, ఇందుకు అనుగుణమైన రాజకీయపు సేర్పాట్లుచేసి వారినీ విషయంలో కొంతగాకపోతే కొంతయినా బ్రిటిషు ప్రభుత్వం సంతృప్తి పరచడానికి ప్రయత్నించే అవకాశాలు ఉన్నవి.

ఈ వారంలో భారతదేశం విషయమై ఏ నిర్ణయాలు ప్రకటింపబడతవని అనుకోడంలేదు. లార్డు ఇస్మే న్యూఢిల్లీకి బయలుదేరివెళ్లే నాటికి అనగా వచ్చేవారం, ఏదైనా ప్రకటన అధికారరీత్యా వెలువడవచ్చును. ఈ పర్యాయం, గత సంవత్సరం సర్ స్టాఫర్డ్ క్రిప్స్ సూచించిన ఫెడరేషన్

(2 వ పేజీ చూడుడు)

నెహ్రూగారికి సిమ్లాలో గొప్ప స్వాగతము

బెంగాలు పంజాబు విభాగనినాదాలు

సిమ్లా, మే 8: భారతదేశ తాత్కాలిక ప్రభుత్వ ఉపాధ్యక్షుడు పండిత జవహర్‌లాల్ నెహ్రూ సిమ్లాలో రాజప్రతినిధి భవనానికి ఈరోజు ఉదయము 9 గంటల 25 నిమిషాలకు చేరినాడు. ఈరోజు ఉదయము కల్కానుంచి రాజప్రతినిధి మోటారుకారులో నెహ్రూపండితుడు ప్రయాణముచేసి ఇక్కడికి చేరినాడు. ఆయన ఇక్కడికి చేరేసరికి రాజప్రతినిధి గృహసింహద్వారానికి ఉభయపార్శ్వాలలోనూ మహాబలాఢ్యులు, దీర్ఘకాయులు అయిన అకాలీ సిఖ్కులు నీలపురంగు తలపాగాలతో బారులు తీరి నిలుచున్నారు. పసుపురంగుజండాలతో జోహారులు చెప్పినారు. దేశసేవికలు జాతీయజండాలతో జోహారులు చెప్పినారు: ఈ విధముగా ఉభయపార్శ్వాలా బారులు తీరినిలుచున్న దేశసేవికలకున్నూ సిఖ్కులకున్నూ నడుమ పెనుకభాగాన జనసమూహము అశేషముగా పోగయింది. వారందరున్నూ నెహ్రూపండితునికి ఘనము అయిన స్వాగతము చెప్పినారు.

రాజప్రతినిధిగృహాంగణానికి కొంచెము ఇవతలనే నెహ్రూపండితుడు కారులో నుంచి దిగి నడవసాగినాడు. ఉభయపార్శ్వాలఉన్న జనులున్నూ తమసంతోషాన్ని తెలియచేయడానికి జయ జయధ్వానాలుచేసినారు. బెంగాలు పంజాబు రాష్ట్రాలను విభజించవలసిందని నిదానాలు చేసినారు.

నెహ్రూపండితుడు సింహద్వారము దాటి రాజప్రతినిధి గృహావరణలోకి పోయినతరువాత జనసమూహము ఊరేగింపుగా పట్టణములోకి సాగిపోయినారు.

విండ్సర్ దంపతులు

న్యూయార్కు, మే 9: విండ్సర్ దంపతులు 'క్వీన్ ఎలిజబెత్' అనే ఓడలో ఈ శనివారంనాడు ఇంగ్లండుకు ప్రయాణమవుతున్నారు. వీరు ఇంగ్లండులో ప్రస్తుతం కొంతకాలంపాటు వుండదలిచారని విండ్సర్ ప్రభువు కార్యదర్శి తెలియజేస్తున్నాడు.

అమెరికాతనఆర్థికబలంతోఫ్రాన్సును మితవాదపక్షానికి తిప్పితే ఫలితం రక్తపాతమేనని వాలెస్ హెచ్చరిక

[అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్]

న్యూయార్కు, మే 8: అమెరికా మాజీ ఉపాధ్యక్షుడు హెన్రీవాలెస్ ప్రెసిడెంట్ ట్రూమన్, విదేశవిధానాన్ని విమర్శిస్తూ "న్యూ రిపబ్లిక్" పత్రికలో ఈ కింది వ్యాసం వ్రాశాడు:" ట్రూమన్ సిద్ధాంతాన్ని ప్రయోగించి పరీక్ష చేయడానికి ఫ్రాన్సును కార్యరంగంగా పెట్టుకున్నట్లయితే, అది విపత్తుకు దారితీస్తుందని హెచ్చరిక చేస్తున్నాను. పశ్చిమయూరప్ మొత్తంమీద ఇప్పటికీ అంతర్జాతీయతకు, ప్రజాస్వామ్యానికీ ఫ్రాన్సు ఒక్కటేప్రాచీనకేంద్రం. పశ్చిమయూరప్‌లోని మిగతా దేశాలన్నీ ఫ్రాన్సుచుట్టూ తిరుగుచున్న ఉపగ్రహాల లాంటివి. ఈనాడు పశ్చిమయూరప్‌పై ఆధిపత్యంలోపం అటు అతివాదులు, ఇటు మితవాదులు అసహనమితోతో పనిచేస్తున్నారు. అతి

2 వ పేజీ చూడుడు

భారతదేశం మధ్యప్రాచ్యాలనుండి రెండేళ్లలోబ్రిటిష్‌సేనలఉపసంహారం

బ్రిటిష్‌పార్లమెంట్‌సభ్యుడు క్రాస్‌మన్ ప్రకటన

లండన్, మే 8 'భారతదేశంనుంచి సమీప మధ్యప్రాచ్యదేశాలనుంచి, రెండు సంవత్సరాల్లోగా బ్రిటిషు సాయుధ సైన్యాలు పూర్తిగా ఉపసంహరింపబడతాయి" అని బ్రిటిషు పార్లమెంటరీ సోషలిస్టుపార్టీలో అధికార వర్గానికి నాయకుడైన క్రాస్‌మన్, అన్నాడు. క్రాస్‌మన్, చాలాఘటికుడు. ఇటీవల పార్లమెంటులో ప్రభుత్వంపై సోషలిస్టు అతివాదవర్గపు తిరుగుబాటును నడిపింది యీ యనే. బ్రిటిషుప్రధాని పదవిలో ఉండవలసింది అట్లీగారు, క్రాస్‌మన్ ఉండాలి అని ఒకప్పుడు చర్చిల్ గూడా యీయనని ప్రశంశించాడు.

క్రాస్‌మన్ యివ్వాళ శాసనసభ 24 సమావేశం ముగిసినపిమ్మట మంచి ఉత్సాహంతో బయటకు వచ్చాడు. "విశాల మధ్యప్రాచ్యసంరక్షణ బాధ్యత మనపై వేసుకోవడం తలకు మించినభారమని ప్రతివాడికి తెలుసు. ఆ బాధ్యతను యిప్పుడు స్వీకరించవలసినదేశం అమెరికా. అక్కడ సైన్యాలుండాలంటే, అమెరికా సైన్యాలే అక్కడ ఉండాలి. అందుచేత బ్రిటను అక్కడినుంచి తక్షణం వైదొలగాలి మనం మంచిగా ఉన్నప్పుడే మూటాముల్లె సర్దుకొని బయటకు రావడం ఉత్తమం. మనం అక్కడినుంచి తప్పుకొంటే, మనస్థానంలోకి అమెరికా రాదనీ, రష్యా యే ఆదేశాలపై ఆధిపత్యం గ్రహిస్తుందనీ అనేవాళ్లని నేనుచాలామందిని చూచాను. కాని నేను వారిమాటలను నమ్మను. భారతదేశానికిగాని, లేక మధ్యప్రాచ్యానికి సైన్యాలను పంపడానికి రష్యా చాలా భయపడుతుంది. అలా సైన్యాలు పంపడమంటే యుద్ధం ప్రకటించడమేనన్న విషయం రష్యాకు బాగా తెలుసు.

భారతదేశ విభజన

బ్రిటిష్ మిలటరీ సలహాదారుల అభిప్రాయం

లండన్, మే 8 వామపక్ష పత్రికయైన 'న్యూస్ క్రానికిల్' నేటి సంచికలో ఇలా వ్రాసింది —"దేశవిభజనజరిగి, హిందువులు, ముస్లింలూ ఎవరికి వారు వేర్వేరుగా సేనలను ఏర్పాటుచేసుకోడవ్ల తటస్థిస్తే, భారతదేశ సరిహద్దుల లోపలనేగాక వెలుపలకూడా అనేక నూతనపరిస్థితులు నూతన సమస్యలుద్భవించగలవు. పాకిస్తాన్ ఆరబ్ లీగులో చేరితే, లీగులో ఇప్పటున్న అరేబియన్లన్నీటికంటెను పాకిస్తాన్ పైచెయ్యి అవుతుంది. ఉత్తరోత్తరా భారతదేశంలో ఎన్నడైనా సాయుధసంఘర్షణ జరిగిందో, పాకిస్తాన్, పక్షాన ఉండే, ఈ బైటిదేశాలన్ని ప్రమేయం కల్పించుకోడం తప్పనిసరి అవుతుంది. ఇది ఎంత ప్రమాదకరపైన పరిస్థితో వేరే చెప్పనవసరంలేదు. ఇట్టి ప్రమాదాలకు అవకాశం కలుగకుండా దేశ ఐక్యతను కాపాడాలని కాంగ్రెసు అభిప్రాయం. ప్రస్తుతం బ్రిటిషు మిలిటరీ వర్గాలుకూడా బహుశా ఈ ధోరణిలోనే సలహా ఇవ్వవచ్చునని పిస్తోంది. అత్యంత క్లిష్టమైన ఈసమస్యను త్వరలోనే పరిష్కరించవలసి ఉన్నది. కళ్లుమూసుకొని సామ్రాజ్యాలు సంపాదించవచ్చును, గాని వాటిని వదిలించుకోడం మాత్రం అంత సులభమైనపని కాదు'

"సరిహద్దుప్రజలు సె. 93 పరిపాలనను సహింపరు"

లీగ్ అధ్యక్షునికి డాక్టర్ ఖాన్ సాహెబ్ సమాధానం

పెషావరు, మే 8: "అన్యాయముగా (93 వ సెక్షన్) అమలు పరచడానికి ఒత్తిడిచేస్తే పఠానులు ఎంతమాత్రమూ సహించరు. భారతీయుడు ఎంతటివాడు అయినప్పటికిన్నీ సరిహద్దు రాష్ట్రములో 93 వ సెక్షన్ అమలులో పెట్టవలెను అనడము దారుణము అయిన విషయము" అని సరిహద్దురాష్ట్ర ప్రధానమంత్రి డాక్టర్ ఖాన్‌సాహెబ్ పత్రికా విలేఖరుల సమావేశములో ఈనాడు ప్రకటించినాడు.

ఈ సందర్భములో ఆయన ఇంకా ఈ విధముగా చెప్పినాడు. "93 వ సెక్షన్ ప్రకారము జరిగిన పరిపాలనను ఇంతకు పూర్వము మేము తొలగించినాము. అటువంటి పద్ధతిని ఇకముందు ఈ రాష్ట్రములో సాగనీయము. బ్రిటిషువారు వెళ్లిపోయిన తరువాత ప్లెబిసయిటు తీసుకొంటే పఠాను ప్రజాభిప్రాయము ఏమిటో తెలుస్తుంది. ప్లెబిసయిటు అంటే సరిహద్దు రాష్ట్ర ప్రజలు నిస్కపటముగా ఇచ్చే ఓటు అన్నమాట. ఆ ఓటు ఇవ్వడములో పఠానులను ఎప్పుడూ మోసము చేస్తున్నవారు ప్రమేయము ఏమీ ఉండకూడదు. ఈ విషయములో వారి పలుకుబడిని ఎంతమాత్రమూ వినియోగించరాదు.

"సరిహద్దురాష్ట్రములో ఉన్న తగాయిదా పేదవారికిన్ని స్వప్రయోజన పరులకున్నూ సందిందించింది. ఇక్కడ ముస్లిములీగువారు సాగిస్తున్న ఆందోళనసున్నూ మిగతా భారతదేశములో జాతీయాందోళనసున్నూ ఏమీ సంబంధములేదు. పఠానులకు వారి విద్యుక్తధర్మము ఏమిటో బాగా తెలుసును. వారు స్వాతంత్ర్యముకోసము ఎదురుచూస్తూ ఉన్నారు. అందువల్ల కొద్దిమంది ఫ్రీ వాలంటీర్లు ఊరేగింపులు సాగించినా పంజాబు నుంచీ ఆటవిక ప్రదేశమునుంచీ దబ్బు పుచ్చుకొని మరికొంతమంది వాలంటీర్లు వచ్చి ఊరేగినా పఠానులలో మార్పువచ్చేది ఏమిన్నీ లేదు."

(2 వ పేజీ చూడుడు)

జావా సుమాత్రా దీవుల ఫెడరేషన్‌లో చేర మలయా ఆలోచన

రంగూన్, మే 8: జావా సుమత్రా దీవుల ఫెడరేషన్‌లో అంతర్భాగంగా, మలయా స్వపరిపాలనాధికారంగల రాజ్యంగా యేర్పడడమే, యిప్పుడు స్వాతంత్ర్య పోరాటాన్ని సాగిస్తున్న మలయా కార్యాచరణ సమితి అంతిమ లక్ష్యం. "అని యీ సమితి ప్రధాన సలహాదారుడు డా॥ బ్రహ్మనుద్దీన్ యివ్వాళ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించాడు.

"ఈ లాంటి ఫెడరేషనే, ఆసియాఖండానికి శాశ్వత శాంతిని చేకూర్చగలదు; ప్రాచ్యదేశాలపై, ఆసియా, ఇతరజాతుల ప్రాబల్య ప్రమాదాన్ని సమూలంగా తుడిచేయగలదు."

జపాను ఆక్రమణ ఫలితంగానే మలయా ప్రజలలో రాజకీయ చైతన్యం ఉద్భవించిందని, అప్పటివరకు మలయాలో రాజకీయాలను బ్రిటిషువారు కఠినంగా నిషేదించుటచే జాతీయోద్యమం రహస్యంగా పనిచేయవలసి వచ్చిందని బ్రహ్మనుద్దీన్ అన్నాడు.

విశాలసిరియా స్థాపన

ట్రాన్స్ జోర్డాన్ రాజు హామీ

బాగ్దాద్, మే 8: ట్రాన్స్ జోర్డాన్ రాజు అబ్దుల్లా యుద్ధానంతర విధానాన్ని వివరీకరిస్తూ, ట్రాన్స్‌జోర్డాన్, సిరియా, పాలస్తీనాలను కలిపి విశాల సిరియా స్థాపనకు తాను దోహదం చేస్తానని మాట ఇచ్చాడు. బ్రిటిషు ప్రభుత్వం కీర్తిశేషుడైన తనతండ్రికి ఇట్టి విశాలసిరియా స్థాపనకు సహాయపడతామని లోగడ హామీ ఇచ్చినట్లు ఋజువు చేయడానికి అబ్దుల్లా లిఖిత పూర్వక నిదర్శనాలను సైకం త్రికన ప్రకటనలోపొందుపరిచాడు. విశాలసిరియా స్థాపన ఆరబ్ రాజ్యసమితికి సహాయకారిగా గలదని అబ్దుల్లా అంటున్నాడు.

గంటల పంచాంగం

నర్వజిత్ సం॥ వైశాఖ బ॥ పంచమి
1947 సం॥ మే 10 శనివారం
శ॥ పంచమి రా॥ 8 2 పూటా రా॥ 9 25 వర్జ్యం
రే॥ 6-58 కు.

బ॥ షష్ఠి మే 11 ఆదివారం
ఆ॥ షష్ఠి రా॥ 10-28 ఉపా రా॥ 12-23 వర్జ్యం
ఉ॥ 6-24 ల॥ 8 13 కు.

ఆంధ్రపత్రిక
నర్వజిత్ సం॥ వైశాఖ బ॥ పంచమి
శనివారము

లండన్‌సమాలోచనలు

"బ్రిటిష్ ప్రభుత్వము ప్రస్తుతము సరిహద్దు సమస్యను సమగ్రముగ పరిశీలించుచున్నది. ఇప్పుడు లార్డు ఇస్మే లండన్‌లో ఉన్నాడు. భారతదేశము అంతటికి సంబంధించిన నిర్ణయములు కొద్దిరోజులలోనే ప్రకటితము కాగలవని నేను భావించుచున్నాను" అని ముస్లింలీగ్ అధ్యక్షుడు జిన్నాగారు సరిహద్దురాష్ట్రములో ముస్లింలీగ్ ఉద్యమము పుట్టుపూర్వోత్తరముల వివరించుచు, బుధవారము చేసిన ప్రకటనలో తెలిపిరి. రాజప్రతినిధి లార్డు మౌంట్‌బాటెన్ తన ప్రధాన సలహాదారుడైన లార్డు ఇస్మే ద్వారా బ్రిటిష్ ప్రభుత్వమునకు భారతదేశ పరిస్థితులను, తను భారతనాయకులతో జరిపిన సంప్రతింపులను వివరించుచు, ఒక నివేదికను పంపినట్లు మాత్రము వెల్లడియైనది. ఆ నివేదిక యందలి విషయముల గురించి విపరీతముగ ఊహాగానము జరుగుచున్నది. దేశవిభజన వినా భారత రాజ్యాంగ సమస్యా పరిష్కారమునకు వేరు మార్గము లేదని వైస్రాయి బ్రిటిష్ ప్రభుత్వమునకు స్పష్టము చేసినట్లు కొన్ని వార్తలు తెలుపుచున్నవి. విభజన విషయమున బ్రిటిష్ ప్రభుత్వమువారొక నిర్ణయమునకు వచ్చినట్లును, కేవలము భారతదేశ భవిష్యద్రక్షణను గురించియే మంత్రులు ఒక అభిప్రాయమునకు రాలేకయుండిరని మరికొన్ని వార్తలు సూచించుచున్నవి.

దేశ విభజనమును కాంగ్రెస్ అంగీకరించెనని చెప్పి, బ్రిటిష్ ప్రభుత్వము జిన్నాగారి పాకిస్థాన్ కోరికను మన్నింపవచ్చును. పంజాబ్, బెంగాల్ రాష్ట్రముల విభజనకు కూడ బ్రిటిష్ ప్రభుత్వము సమ్మతింపవచ్చును. కాని, ఆ విభజన కాంగ్రెస్ కోరిన విధముగ జరుగునా యన్నది సందేహాస్పదమే. ఈ రాష్ట్రవిభజన ఈ రెండు రాష్ట్రములతో ఆగిపోవునా, లేక ఇటీవల ఒక ముస్లింలీగ్ నాయకుడు కోరినట్లు మద్రాస్, బీహార్, సంయుక్త రాష్ట్రములను కూడ ఇదేవిధముగ విభజింతురా? ఇప్పటి మద్రాసురాష్ట్రము విభాగము కాకతప్పదు. కనుక పంజాబ్, బెంగాల్ విభజనతోబాటు, ఇతర రాష్ట్రముల విభజనమును కూడ బ్రిటిష్ ప్రభుత్వము ఆలోచించుచున్నదా?

బ్రిటిష్ ప్రభుత్వమువారు కూడ ముస్లింలీగ్‌తో బాటు మే 16 వ తేదీ ప్రకటనను తిరస్కరించి భారతదేశ ఐక్యతను విచ్ఛిన్నముచేయు కొత్త పథకమును ఇప్పుడు తయారు చేయుచున్నట్లు స్పష్టమగుచున్నది. భారతదేశ రక్షణముపేరిట ఈవిభజన భారత ప్రజాభీష్టమునకు భిన్నముగ జరుగవచ్చును.

భారతదేశపు తూర్పు పశ్చిమ సరిహద్దులు తేలికగ శత్రుదాడికి గురికావచ్చునని బ్రిటిషు మంత్రివర్గరాయబారులు తమ మే 16 వ తేదీ ప్రకటనలో వివరించియుండిరి. పంజాబ్, సింధు, సరిహద్దు రాష్ట్రములు-బెలూచిస్తాన్‌లను ఒకవర్గముగను, బెంగాల్ అస్సాం రాష్ట్రములను ఒక వర్గముగను ఏర్పాటు చేయుటకుకూడ ఇదే కారణము. కనుక దేశవిభజన విషయమును బ్రిటిష్ మంత్రివర్గము పునరాలోచించునప్పుడు ఈ విషయమై వారు తిరిగి నిర్ణయము చేయునప్పుడు ఈ రక్షణసమస్యకే ఎక్కువ ప్రాధాన్యమివ్వవచ్చును. కాంగ్రెసు కోరిన ప్రకారము పంజాబ్‌ను విభజించి పశ్చిమ పంజాబ్‌ను సరిహద్దు రాష్ట్రంలో కలిపివేయవచ్చును. ఇందువల్ల పంజాబ్, సరిహద్దు సమస్యలు రెండును. ఒకే సమయమున పరిష్కారము కావచ్చును. కాంగ్రెస్ వారు కోరిన ప్రకారము పంజాబ్ విభజన జరుగవచ్చును. లీగ్ కోరినట్లు సరిహద్దురాష్ట్రమున తక్షణమే ఎన్నికలు జరుపవచ్చును. ఇందుకు ప్రాతిపదికగ ఆ రాష్ట్రమున సెక్షన్ 93 పరిపాలనమును అమలుచేయుటకూడ జరుగవచ్చును.

సరిహద్దురాష్ట్ర ప్రజలు ఈ ఏర్పాటుకు సమ్మతింతురా యన్నది అసలుప్రశ్న. బ్రిటిష్‌వారి కిట్టి సమ్మతితో ప్రమేయము లేకపోవచ్చును. కాని సరిహద్దు పరానులు ఇతరుల ప్రమేయమును సహింపరని, ప్రధాని డా॥ ఖాన్ సాహెబ్ విస్పష్టము చేసెను. "పరానుల అభిప్రాయమునకు విరుద్ధముగను, అన్యాయముగను వారిపై ఏవిధమైన ఒత్తిడి కలుగచేసినను దాని ఫలితమును జిన్నాగారును, వారి మిత్రులును అనుభవింపవలసి యుండును." అని జిన్నాగా రిటీవలి ప్రకటనకు సరిహద్దు ప్రధాని డా॥ఖాన్ సాహెబ్ గారు స్పష్టముగ ప్రకటించిరి. బ్రిటిష్ ప్రభుత్వమువారు కూడ సరిహద్దు ప్రధాని హెచ్చరికను గమనించి ప్రవర్తింపవలసి యుండును.

ఈ పరిస్థితులలో లార్డు ఇస్మే బ్రిటిష్ మంత్రివర్గముతో సంప్రతించిన మీదట, బ్రిటిష్ ప్రభుత్వము నిర్ణయములు ఎంతవరకు ఆచరణ సాధ్యమో చూడవలసి యున్నది. దేశమునుండి వెళ్లిపోదలచుకున్న బ్రిటిష్‌వారు పరిస్థితుల నీ విధముగ మరింత క్లిష్టమొనర్చుట ఎందుకో బోధపడదు. డిసెంబరు 6 వ తేదీ, ఫిబ్రవరి 20వ తేదీ ప్రకటనల ననుసరించి సూటిగ వ్యవహారమును సాగించిన అన్ని సమస్యలు భారతదేశముననే పరిష్కారము కాగలవు. భారతదేశము భవిష్యత్తు విషయమున అంత్య నిర్ణయాధికారము భారతీయులదేనని అంగీకరించియు, భారతీయులకై తామే నిర్ణయములు చేసి అమలు జరుపుటకు బ్రిటిష్ ప్రభుత్వ మిప్పుడు ప్రయత్నించుచున్నది. వీటివలన బ్రిటిషుప్రభుత్వ సంకల్పశుద్ధిని సందేహింపవలసి వచ్చుచున్నది.

ఉత్తర బర్మాలో భూకంపం

బొంబాయి, మే 9 ఇక్కడికి 1450 మైళ దూరాన వున్న ఉత్తర బర్మాలో ఒకచోట భూకంపంవచ్చినట్లు బొంబాయి సిస్మాగ్రాఫ్ యంత్రం సూచిస్తున్నది.

సంస్థానాల నిర్భయం

(1-వ పేజీ తరువాయి)

రోజులుగా సమావేశము అయినారు. నవానగర్ జాంసాహెబ్ అస్వస్థత వహించినాడు. ఈ యాసంస్థానాల, కాఠియావాడ్ రాజ్యాంగ విధాన మసాయిదాను అంగీకరించే విషయము చర్చించినారు.

ఈ సమావేశానికి నవానగరు, పోర్బందరు, గోండల్, కోట, బుంది, దుంగార్పూరు, లుణావాడా, రాజపిప్లా, కాంబే, సాచిన్, రట్లమ్ సంస్థానాల వారున్నూ వచ్చినారు.

ఉదయము ఇష్టాగోష్ఠిగా అందరూ సమావేశము అయినారు. కాఠియావాడ్‌లో ఆయా ప్రాంతాలకు సంబంధించినవారు అందరున్నూ మురాలు మురాలుగా సమావేశము అయి వారివారి సమస్యలను గురించి చర్చించినారు. చర్చలు ఇంకా పూర్తికాలేదు. సమావేశము రేపటికి వాయిదా వేసినారు.

కాశీ రాజ్యాంగ పరిషత్తులో చేరుతుంది

కాశీ, మే 8: కాశీ సంస్థానమువారు రాజ్యాంగ పరిషత్తులో చేరడానికి నిశ్చయించినారు. కాశీ-రాంపూరు నియోజక వర్గమునుంచి సంస్థానమువారు ఒక ప్రతినిధిని పంపిస్తారు. లెఫ్టినెంట్ రాంపూరు ప్రభుత్వమువారు ఆ ప్రతినిధిని నామినేటు చేస్తారో లేక సంస్థాన ఎసెంబ్లివారు ప్రతినిధిని ఎన్నుకొంటారో ఇంకా నిర్ణయము కాలేదు.

పరిషత్తుకు తూర్పుసంస్థాన మండలి ప్రతినిధులు

కటక్, మే 8. తూర్పు సంస్థాన మండలి అధ్యక్షుడు అయిన బాన్ సంస్థానాధీశుడు, తమ మండలితరఫున రాజ్యాంగ పరిషత్తులో పాల్గొనే 8 మంది సభ్యుల (ఎన్నుకున్నవారు, నామినేట్ చేసినవారు) పేర్లను జూలై 10 తేదీనాటికి ప్రకటిస్తాడు. తూర్పు సంస్థానాలను ప్రతినిధుల ఎన్నిక నిమిత్తం ఒరిస్సా సంస్థానాలనీ, టిటిస్ ఘర్ సంస్థానాలనీ రెండు వర్గాలు చేశారు. వోట్లులెక్క పెట్టడం మొదలైనపనిఅంతా జూన్ 29 వ తేదీకి పూర్తిఅవుతుంది.

కాంగ్రెస్ నాయకులతో మైసూరుఅధ్యక్షుని చర్చలు

న్యూఢిల్లీ, మే 8 మైసూరు సంస్థాన కాంగ్రెసు అధ్యక్షుడు కె. సి రెడ్డి యిక్కడకువచ్చి మైసూరు పరిస్థితులను గురించిన్నీ రాజ్యాంగ పరిషత్తులో మైసూరు సంస్థానమునుచేరే విషయాన్ని గురించిన్నీ గాంధీజీ నెహ్రూపండితుడు, సర్దార్ పటేలు మొదలయిన నాయకులతో చర్చించినాడు.

ఆయన ఈ విధముగా పత్రికావిలేఖరులతో చెప్పినాడు. "రాజ్యాంగ పరిషత్తు జయప్రదముగా సాగేటందుకు మైసూరు సంస్థానము రాజ్యాంగ పరిషత్తులో చేరవలెను. ఈ విషయములో మైసూరుప్రజలు అందరున్నూ రాజ్యాంగ పరిషత్తులో చేరవలెననే అంటూఉన్నారు. ఈ విషయాన్ని గురించి సంస్థాన కాంగ్రెసుసంస్థాన అధికార వర్గమువారికి తెలియచేసింది."

(1) మైసూరు సంస్థానములో బాధ్యతాయుత పరిపాలనము నెలకొల్పవలెననీ (2) మైసూరు రాజ్యాంగ విధానాన్ని నిర్ణయించేటందుకు ఒక రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చేయవలెననీ (3) ఇందుకు తాత్కాలిక ప్రభుత్వాన్ని మైసూరుకు ఏర్పాటు చేయవలెననీ (4) భారతదేశ రాజ్యాంగ పరిషత్తుకు ప్రజలు ఎన్నుకొనే ప్రతినిధులను పంపించవలెననీ మైసూరు సంస్థాన కాంగ్రెసువారు మైసూరు ప్రభుత్వమువారిని కోరినారు. మైసూరు దివాన్ సర్ ఆర్కాటు రామస్వామి మొదలియార్ ఢిల్లీ నుంచి తిరిగి మైసూర్ సంస్థానమునుచేరిన వెంటనే ఆయా విషయాలను కాంగ్రెసు ప్రతినిధులతో చర్చిస్తాడని తెలుస్తూ ఉంది.

సంస్థాన కాంగ్రెసు ప్రతినిధులకున్నూ, దివానుకున్నూ రాజ్యాంగ సంస్కరణల విషయములో జరుగుతూ ఉన్న సంప్రదింపులవల్ల మే 1 తేదీన సాగించవలెనని తలపెట్టిన సత్యాగ్రహోద్యమము తాత్కాలికముగా ఆగిపోయిందనిన్నీ కాంగ్రెసువారి కోర్కెలను మైసూరు ప్రభుత్వమువారు మన్నించకపోయేట్లయితే సత్యాగ్రహోద్యమము మైసూరులో తప్పదనిన్నీ రెడ్డిగారు చెప్పినారు.

భావనగర్ ప్రజా పరిషత్సమావేశము

రాజకోట, మే 8. భావనగరు ప్రజాపరిషత్తువారి ఆరవ సాంవత్సరిక సమావేశము బలవంతరాయ్ మెహతా అధ్యక్షతను ఫిరోహార్ బట్టణములో మే నెల 3,4 తేదీలలో జరిగింది. ప్రజాపరిషత్తువారి ఎన్నికల ప్రణాళికలో సమిష్టి జీవనానికి చెప్పి అన్ని సంస్కరణలను భావనగరు ప్రభుత్వమువారు వెంటనే అమలు పరచవలెనని తీర్మానించినారు.

కరదలవల్ల నష్టపడిపోయినవారికి సహాయముచేసేటందుకు ప్రభుత్వమువారు వెంటనే పూనుకోవలెననీ, సంస్థాన ఫ్యాక్టరీలలో కార్మికులస్థితులు మొదలయిన విషయాలను విచారించేటందుకు ఒక కమిటీ ఏర్పాటుచేయవలెనని మరిఒక తీర్మానము చేసినారు. పండిత జవాహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభభాయి పటేలు, డాక్టరు పట్టాభి సీతారామయ్య బి. జి. ఖేర్, మొరార్జీదేశాయి మొదలయినవారు ఈ సమావేశానికి శుభసందేశాలను పంపించినారు.

పాటియాలా ప్రతినిధులు

న్యూఢిల్లీ, మే 9 రాజ్యాంగ పరిషత్తుకు పాటియాల సంస్థానం తరఫున ఇద్దరు ప్రతినిధులను ఎన్నుకున్నారు. వీరి ప్రాతినిధ్యాన్ని సవాలు చేస్తూ పాటియాలా సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడు సుందరలాల్‌గారు మహాసభాపతి డా॥ రాజేంద్రప్రసాద్‌గారికి ఒక పిటిషను దాఖలుచేశారు.

హైద్రాబాదు కాంగ్రెస్ వాదుల అరెస్టు

హైదరాబాదు, మే 8 నేటి సాయంకాలము సుల్తాన్ బజారులో శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌గారు ఉపన్యసింపవలసియుండినచోట సమావేశమై యుండిన జనసమూహములను పోలీసులు చెదరగొట్ట ప్రయత్నింపగా వారిపై ప్రజలు రాళ్లు రువ్విరి. ఇందువల్ల 12 మంది పోలీసులకు గాయములు తగిలెను. తరువాత పోలీసులు అల్లరి మూకలను చెదరగొట్టటకు అశ్రువాయువును ప్రయోగించిరి.

సంస్థాన కాంగ్రెస్ కార్యవర్గసభ్యుడొకడు, ఇంకా నల్గురు కాంగ్రెసువాదులు సభజరుప ప్రయత్నింపగా వారిని పోలీసులు అరెస్టు చేసిరి.

అంతకుపూర్వము కాంగ్రెస్ వాలంటీర్లు జట్లుజట్లుగా హైదరాబాదు, సికింద్రాబాదు రాజమార్గములనుండా వెళ్లి జయప్రకాశ్ నారాయణగారి అరెస్టుకు అసమ్మతి దెలుపుటకుగాను దుకాణములను మూయవలసినదని దుకాణదార్లను కోరిరి. బీగమ్ బజారువద్ద బలవంతంగా మహమ్మదీయ దుకాణములను మూసివేయించ ప్రయత్నింపగా పోలీసుల సహాయము కోరబడెను. మధ్యాహ్న సమయమున 200 మంది వాలంటీర్లు హైదరాబాదునందలి ప్రధాన రాజమార్గములలో నినాదములు గావించుచు తిరిగిరి. వీధులయందలి దీపములన్నియు పగులగొట్టబడుటచే సుల్తాన్ బజారు నేటిరాత్రి అంధకారబంధురమై యుండెను.

హైదరాబాదునందలి మూడు ప్రాంతములలో 145 సెక్షను అమలుచేయబడినది. ఇది నాల్గు రోజులవరకు అమలులో నుండును. అల్లరులు జరిగిన ప్రాంతములలో పోలీసులు గస్తీ తిరుగుచున్నారు.

(ఇతర వార్తలు 8 వ పేజీలో ప్రకటింపబడినవి)

వాలెస్ హెచ్చరిక

(1-వ పేజీ తరువాయి)

వాదులకు రష్యా నాయకత్వం; మితవాదులకు జాన్ ఫాస్టర్ డల్స్ మొదలైన అమెరికన్ రిపబ్లికన్ ప్రభృతుల నాయకత్వం. రష్యా అమెరికా శిబిరాల ప్రదర్శనకు జర్మనీ నేటికీ యుద్ధరంగంగా ఉపయోగపడుతున్నది. ఈగెండు దేశాలసంబంధాలు తెగతెంపులు కావచ్చు. ఏవిధంగా తెగతెంపులు యేదీ ఫ్రాన్సు నిర్ణయిస్తుంది. ఈ కారణంచేతనే అమెరికా విదేశశాఖవారు జాన్ ఫాస్టర్ డల్స్‌కూడా ఫ్రాన్సుకు ప్రాధాన్యమిస్తున్నారు. ఫ్రాన్సుకు ఈనాడు చాలా అవసరంగా అమెరికన్ సహాయం కావాలి; ఫ్రెంచి రాజకీయాలు ప్రస్తుతం అతి ఆస్థిరంగా వున్నవి. విపరీతమైన ఒత్తిడి జరుగుతున్నది. రాజకీయాలతో ఏ విధమైన సంబంధంలేని ప్రాతిపదికపై ఫ్రాన్సుకు సహాయం అందజేసినట్లయితే, ప్రజాస్వామ్య విధానం బలపడుతుంది. అమెరికా తన అపార ఆర్థికసంపదను, ప్రాభవాన్నీ వినియోగించి ఫ్రాన్సును మితవాదపక్షానికి — అంటే సోవియట్ ప్రతికూలవర్గానికి తిప్పకోడానికి ప్రయత్నించినట్లయితే, పర్యవసానం రక్తపాతమే కావచ్చు."

వచ్చేవారం ప్రకటన

(1-వ పేజీ తరువాయి)

కన్నా దుర్బలమైన ఫెడరేషన్ ఒకటి సూచించబడ వచ్చునని ఊహించడమాత్రమున్నది. ఈ దుర్బల ఫెడరేషన్లో మూడు సబ్ ఫెడరేషన్లు ఉంటవి —అమాత్యత్రయ పథకంలోని ఏ గ్రూప్ ఒక సబ్ ఫెడరేషన; ముస్లింలీగు పాకిస్తాన్, కిందికి రావాలని పట్టుబడుతున్న బి, సి గ్రూపులు రెండూ కలిసి ఒక సబ్ ఫెడరేషను; సంస్థానాలన్నీ కలిసిన సబ్ ఫెడరేషన్ ఒకటి ఈ సబ్ ఫెడరేషన్లకు రెసిడ్యువరీ అధికారాలు (శేషాధికారాలు) ఉంటవి; ఈ సబ్ ఫెడరేషన్లు అన్నింటికీ కలిపి ఒక దుర్బలమైన ఫెడరల్ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడమూతుంది, ఈ ఫెడరల్ ప్రభుత్వానికి సబ్ ఫెడరేషన్లు చాలా స్వల్పమైన పరిమితాధికారాలు దత్తత చేస్తవి; మిగతా శేషాధికారాలన్నీ ఆయాసబ్ ఫెడరేషన్ల స్వాయత్తమై ఉంటవి. భారతదేశ చరిత్రలో వచ్చేవారం అత్యంత ప్రధానమైన ఘట్టం ప్రారంభంకాగలదని ఇక్కడ అందరూ అనుకుంటున్నారు. లార్డు ఇస్మే లండన్ నుంచి బయలుదేరక పూర్వమే, తాత్కాలిక ప్రభుత్వ వాణిజ్యశాఖా సభ్యుడైన చుంద్రిగర్‌గారు అక్కడికి చేరుకోడం తటస్థిస్తుంది. చుంద్రిగర్‌గారు ఒక పాన్ అమెరికన్ ఏర్వేస్ విమానం మీద లండన్‌కు మే 10 వ తేదీన వస్తున్నాడు. చుంద్రిగర్ జెనీవాలో జరుగుతున్న అంతర్జాతీయ వాణిజ్య సంప్రతింపులలో పాల్గొనడానికే లండన్ మీదుగా ప్రయాణమై వెళ్తున్నాడు, ఈయన లండన్లో ఉండగా జిన్నా తరఫున సర్వాధికారాలుగల ప్రతినిధిగా బ్రిటిష్ ప్రభుత్వంతో రాయబారాలు జరపడానికికూడా అవకాశంఉన్నదని, ఊహించవచ్చుతున్నది.

ఈ మాసం ఇంకా కొన్నిరోజులు పోయినాక, ఆర్థికమంత్రి లియాకతాలీ ఖాన్‌గారుగూడా, బ్రిటిష్ ప్రభుత్వంతో స్టెర్లింగ్ ఋణాల విషయమై చర్చించడానికి లండన్, రావడం తటస్థిస్తుంది. అదే సమయానికి అప్పులిచ్చిన మిగతా దేశాల ప్రతినిధులుకూడా లండన్ చేరుకుంటారు. స్టెర్లింగు ఋణపరిష్కారం విషయమై ఈ సమావేశంలో బ్రిటన్ వివిధదేశాలతోనూ ఒక సమాధానానికి రావలసి ఉంటుంది.

(యు. పి. ఏ.)

పరానులు 93 సెక్షన్ సహించరు

(1 వ పేజీ తరువాయి)

"ఇదివరకు బ్రిటీషు సామ్రాజ్యపద్ధతి అమలులోఉన్నప్పుడు చర్చిల్ మంత్రి కొంతమందిని బలవంతులుగా చేసినాడు. అయితే ప్రజాస్వామిక దేశములో అటువంటి సహాయము పొందడము అసంభవము. వారు తమ ఆందోళనను ఇంకా సాగిస్తున్నారు. ఇందుకు వారు ఒకవిధముగా సంతోషముగాఉంది. ఏమంటేపరిహద్దు రాష్ట్రములో ఆ ఆందోళనలో ఉన్న మాయఅంతా ప్రజలకు బోధపడుతుంది. అమాయ అంతావదిలిపోతుంది అంతటితో ఆ ఆందోళన రూపుమాసిపోతుంది. అన్నాతురులయిన నిరుపేదలువారుతెల్పినారు. ఆ నిరుపేదల కాయకష్టముమీద వారు ఇంతవరకున్నూ జీవించినారు. ఇక ముందు సామ్రాజ్య ఆయుధాలు (బయనెట్లు) వారిని రక్షించవలవు ఈ విషయమువారు మరిచిపోగూడదు.

"రానున్న పన్నెండుమాసాల కాలమున్నూ మహా క్లిష్ట కాలము. ఈ క్లిష్ట కాలములో మా వ్యవహారాలను నడిపించే అధికారమువారికి ఉండేట్లయితే పొలిటికల్ శాఖవారు ఏమి చేయకలరో అందరికీ తెలుసును. ఇదివరకు ఒక పర్యాయము అధికారులు ఈ రాష్ట్ర ప్రజలమీద మస్లిం లీగుమంత్రివర్గాన్ని బలవంతముగా విధించినారు. ఆ మంత్రివర్గమువారి చర్యలు అందరికీ విశదము అయినవి. వాటిని ఇప్పుడు నేను గుర్తుకుతీసుకొని రానవసరములేదు. పరానులమీద అన్యాయముగానూ, వారి అభిప్రాయానికి విరుద్ధముగానూ ఏవిధమయి ఒత్తిడికలగచేసి నాజిన్నాయన్నూ ఆయన మిత్రులున్నూ దాని ఫలితాన్ని అనుభవించవలసి ఉంటుంది. అందుకు వారే బాధ్యులు అవుతారు"

శాసనసభలో హత్యా ప్రయత్నం

ఓక్లాహోమా, మే 7: అమెరికా సంయుక్తరాష్ట్రములలోని ఒక రాష్ట్రమగు ఓక్లాహోమా రాష్ట్రములోటాకు శాసనసభలోని సభ్యుడగు టాంఆంగ్లిను గారు సభలో ఉండగా ఆయనమీద ఎవ్వరో నిన్నరాత్రి రివాల్వరు కాల్చిరి.

టాంఆంగ్లినుగారి వయస్సు 61 సం॥లు. ఆయనకు గుండుదెబ్బ తగిలినతర్వాతకూడా ఆయన కదలకుండా నిలబడియే యుండెను. నన్నెవ్వరో దీపుమీద కాల్చిరని ఆయన అన్నాడు.

అప్పుడు సెనెటుసభ జరుగుటలేదు. కాని, సెనెటుసభలోని మెంబర్లు, ప్రేక్షకులు, పనివాండ్లు అచటనే సభామందిరములోనే యుండిరి. టాం ఆంగ్లినుగారి అసిస్టెంటు అని చెప్పబడిన యొకరిని సెనెటుసభ్యులు కొందరు సభా ప్రెసిడెంటువద్దకు తీసికొని వెళ్లిరి. ఆంగ్లిను గారికి ఎక్కువ తీవ్రంగా దెబ్బ తగులలేదని ప్రెసిడెంటుయెదుట చెప్పబడెను.

జపాను కొత్త మంత్రివర్గం

టోకియో, మే 8 జపానులోని సోషల్ డెమోక్రటుపార్టీ నాయకుడగు టెట్సూ కాటయామాగారిని కొత్త మంత్రివర్గమును ఏర్పాటుచేయవలసినదిగా జపాను లిబరలు పార్టీకి చెందిన ప్రధాని షిగెయాయోషిడా గారు కోరిరి.

పాలస్తీనాలో బ్రిటిష్ పరిపాలన

యూదుసంఘం ప్రతినిధి సూచన

ఐక్యరాజ్యసమితి రాజకీయసంఘ సమావేశం

న్యూయార్కు, మే 6 సంయుక్త రాజ్య మహాసభ తాలూకు రాజకీయ వ్యవహారకమిటీ యెదుట పాలస్తీనా వ్యవహారములనుగూర్చి యూదీయ ఏజన్సీ సంఘము తరఫున సాక్ష్యమిచ్చుటకు వచ్చిన ప్రతినిధివర్గమునకు నాయకుడైన రబ్బీ అబ్బా సిల్వరుగారు రాజకీయ వ్యవహార కమిటీకి ఒక సూచనచేసిరి. పాలస్తీనాను బ్రిటిషు గవర్నమెంటువారు ఏ విధముగా పరిపాలించితో వివరిస్తూ ఒక పరిపాలనా నివేదికను వెంటనే బ్రిటిషువారు సమర్పించవలెననియు నిజసందర్భముల పరిశీలించుటకొరకేర్పడిన సత్యపరిశీలన కమిటీవారు పాలస్తీనాలో అశాంతియనూ దౌర్జన్యమునూ ఎందుకు జరుగుచున్నదో దరియాప్తుచేయవలెననియు సూచించిరి.

అమెరికాలోని యూదీయ సంఘమునకు రబ్బీ సిల్వరుగారు ప్రెసిడెంటుగా నున్నారు. పాలస్తీనాలో బ్రిటిషువారు అధికారములను చలాయించుచున్నారు. తమకు పాలస్తీనాలో సర్వాధికారములు తమకే కలవు అన్నట్లుగా వ్యవహరించుచున్నారు. కాని, బ్రిటిషువారు దానికి ధర్మకర్తల వంటివారు మాత్రమే.

పాలస్తీనాలో, అరబ్బులున్నారు యూదులున్నారు వీ రిద్దరికీగల తగాదాలను పరిష్కరించుట మాత్రమే ప్రస్తుత సమస్య కాదు అని రబ్బీసిల్వరుగారు వాదించిరి. బ్రిటిషు ప్రధానిగానుండిన లాయడు జార్జిగారు విన్‌స్టన్ చర్చిలుగారు, అమెరికా ప్రెసిడెంటయిన ట్రూమనుగారు వీరందరును యూదులకొక స్థిరమైన స్వదేశం ఉండవలెనని అంగీకరించియున్నారు. యూదులకొక దేశం ఉండవలెనని నిర్ణయించినప్పుడు ఆ దేశము యూదులకు మాత్రమే ప్రత్యేకించి ఉండవలెనని కోరుటలేదు. ఆ దేశములో ఏ మతమువారైనను సమాన పౌరస్వాతంత్ర్యములతో నివసించుటకు హక్కు ఉండవలెను. కాని, ఒక జాతివారు ఇంకొక జాతివారిపై అధికారమును చలాయించుటతగదు. పాలస్తీనా అభివృద్ధికి యూదులు ఎంతగానో తోడ్పడి యుండిరో యీ కమిటీవారు పాలస్తీనాకువెళ్లి చూచిరావలెను. యూదులు పాలస్తీనాలో స్థిరవాసులైన యెడల, వారిశక్తి సంపదనంతను వినియోగించి మధ్యప్రాచ్య ప్రాంతమునంతను ఆధునిక నాగరిక పద్ధతులలో వృద్ధిలోనికి తీసికొనిరాగలరు. నాజీల మూలంగా అనేక క్రూర హింసలకు పాల్పడి నిలువ నీడలేకుండా తరిమివేయబడిన యూదులు నేడు పాలస్తీనాలో కాపురముండుటకురాగా వారిని అచటినుండికూడా తరిమివేయుట తగునా?

బ్రిటిషువారితో మీకు తగాదా లేదు. వారే మొట్టమొదట యూదులకు పాలస్తీనాలో ఆశ్రమమిచ్చి యుండిరి.

సంయుక్త రాజ్య సభ యొక్క రాజకీయకమిటీలో ఇండియా ప్రతినిధి యగు అసఫాలీగారు ఇలా అన్నారు.

యూదీయప్రతినిధి చాలా మృదువుగా మాట్లాడినందుకు చాలా సంతోషమైనది. కాని వారిని యీ క్రింది 6 ప్రశ్నలకు సమాధానము చెప్పగోరుచున్నాను.

(1) 1900 లో ఎందరు యూదులు పాలస్తీనాలోనికి రానీయబడిరి. 1930 లో ఎందరు రానీయబడిరి. 1939 లో ఎందరు రానీయబడిరి?

(2) యూదీయ నివాసగ్రామ యనే చానికన్నీ యూదీయ రాజ్యమనేదానికిన్ని చాలా వ్యత్యాసమున్నదా లేదా?

(3) యూదులు యూరపు రాజ్యంలో ఎంతకాలంనుంచీ నివసిస్తున్నారు. ఇప్పుడు వారు పాలస్తీనాలో స్థిరవాసులై యుండగలరా?

(4) యూదులు వలసరావడానికి యూదులు ఎందుకు ఆక్షేపిస్తున్నారు?

(5) ఆయా యూరోపియన్ రాజ్యాలలోనే తిరిగి యూదులెందుకు నివసింపరాదు? వారు ఇదివరకు ఆయాదేశాల భాషలనే మాట్లాడుచుండిరి కదా?

(6) యూదుల విషయములో బ్రిటిషువారు చాలా సహాయంచేసి పాలస్తీనాలో ఆశ్రయమును కల్పించుచున్నారని రబ్బీ సిల్వరుగారు కృతజ్ఞత చూపించిరి కదా?

ఇప్పుడు పాలస్తీనాలో బ్రిటిషు ఆఫీసర్లపై యూదులెందుకు దౌర్జన్యములు చేయుచున్నారు.

ఈప్రశ్నలకు నిదానంగా తర్వాత సమాధానం చెప్పెదమని రబ్బీ సిల్వరుగారు అన్నారు. అసఫాలీగారు అడిగిన ప్రశ్నలు ప్రత్యక్ష విషయములకు సంబంధించినవే యని కమిటీచైర్మెను ఆగుస్టిన్ పియర్సను (కెనడా) అన్నారు.

పాలస్తీనా పరిపాలనమునుగూర్చి సమగ్ర నివేదిక నొకదానిని బ్రిటిషువారు సెప్టెంబర్ మాసంలోగా సమర్పింపవలెనని రబ్బీ సిల్వర్‌గారు కోరినందుకు జవాబుగా బ్రిటిషు ప్రతినిధియగు అలెగ్జాండర్ కాడెగానుగారు యిలా అన్నారు.

ఈ సభవారు ఒక స్పెషలు కమిటీని పాలస్తీనా సమస్యలగూర్చి దరియాప్తు చేయుటకు నియమించే యెడల బ్రిటిషువారు తమ ఆధ్వర్యమున పాలస్తీనాను ఇంతకాలమునుంచీ ఎట్లా పరిపాలించియుండిరో వివరిస్తూ ఒక నివేదికను సమర్పిస్తాము.

పాలస్తీనా నిజసందర్భ పరిశీలన కమిటీలో తటస్థరాజ్యాల ప్రతినిధులనే నియమించవలెనని అమెరికా ప్రతినిధి ఒక తీర్మానం ప్రతిపాదించెను. ఇందుకు అనుకూలంగా ఎక్కువ వోట్లు రాగలవని తెలియుచున్నది. కాని యీ కమిటీలో అగ్రరాజ్యాల ప్రతినిధులుండరాదని అసఫాలీగారు సూచించిరి.

కాని రష్యా ప్రతినిధి అందుకు అంగీకరించలేదు. పాలస్తీనా వ్యవహారము చాలా ముఖ్యమైనది కాబట్టి భద్రతామండలిలోని రాజ్యాల ప్రతినిధులు యీ కమిటీలో ఎందుచేత చేరియుండరాదని రష్యా ప్రతినిధి ఆండ్రూ గ్రోమికో వాదించెను.

పాలస్తీనా వ్యవహారాలను గూర్చి అరబ్బు హైయరు కమిటీ ప్రతినిధి వర్గము హాజరై వాదించుటకు అంగీకరించినదని సభలో చెల్లడింపబడెను.

రాజకీయ కమిటీ సమావేశము తిరిగి రేపు జరుగును. పాలస్తీనా నిజసందర్భ పరిశీలన కమిటీ ఏ అంశములనుగూర్చి పరిశీలన చేయవలెనో అట్టి అంశములను క్రోడీకరించుటకొక సబుకమిటీ ఏర్పడవలెనని నిర్ణయింపబడెను.

ధాన్యసేకరణ

బియ్యంరూపంలో యివ్వరాదు

మదరాసు, మే 9 రాష్ట్రంలో అన్ని జిల్లాలందు మే 1 వ తేదీతో అంతమయ్యే వారమునందుబియ్యం 28,680 ట ప్రభుత్వ ఏజెంటులు సేకరించిరి. అంతకు ముందు వారం 24,676 ట. జొన్నలు రాగులు వగయిరా 1886 ట, క్రిందటివారం 2803 ట. వసూలయినవి. కృష్ణాజిల్లాలో క్రిందటివారం ధాన్యసేకరణ జరుగలేదు. గతవారం 1000 ట.

ఉత్పత్తిదారులు ధాన్యరూపంలోగాని, బియ్యంరూపంలోగాని దాఖలు చేయవచ్చునని ఉత్తరువు చేసియున్నందున సేకరణ జయప్రదంగా జరుగలేదనియు, అందుచే ఉభయగోదావరి, కృష్ణా గుంటూరు నెల్లూరు తంజావూరు అదనపు జిల్లాలందు యికముందు రయితులు ధాన్యరూపంలోనే యివ్వాలేగాని బియ్యంరూపంలో యిచ్చుసౌకర్యం తొలగింపబడినదనియు ప్రభుత్వం వారు ప్రకటించుచున్నారు. ఇతర జిల్లాలలో మాత్రం బియ్యంరూపంలో దాఖలుచేసే సౌకర్యం యింకా 15 రోజులవరకు వుండును.

చె

ఆంధ్ర విశ్వవిద్యాలయ పరీక్షాఫలితాలు

వాల్తేరు, మే 6 ఈ సంవత్సరం మార్చి, ఏప్రిల్ మాసాలలో ఆంధ్ర విశ్వవిద్యాలయంవారు జరిపిన ఆయా పరీక్షలలో ఈ దిగువవారు ఉత్తీర్ణులయారు

బి. ఇడి. డిగ్రీ పరీక్ష

రెండవ తరగతి 10 11 15 20 21 30 32 35 45 47 51 57 58 63 78 85 86 93 95 96 99 101 108 117 118 132

మూడవ తరగతి 1 2 3 4 5 6 7 8 9 12 14 16 17 18 22 23 24 25 26 27 28 29 31 33 34 36 37 38 39 40 42 46 48 49 50 52 54 55 56 59 60 62 64 65 66 67 68 69 73 74 75 76 77 79 81 82 83 84 87 88 89 90 91 92 96 97 98 100 102 104 105 106 107 109 110 111 112 113 115 116 119 120 121 122 123 124 125 126 127 128 129 130 131 133 134 136

8 మెన్ పరీక్షలో ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు.

ప్రాక్టికల్ లో మాత్రం ఉత్తీర్ణులైన వారు 19 43 58 61 70 80 114

71 72 నంబర్ వారి ఫలితాలు తర్వాత ప్రచురించడమవును.

ఒరియంటల్ టైటిల్స్ పరీక్షలు

విద్యాప్రవీణ

ప్రిలిమినరీ 1 2 5 6 54 56 83 84 87 88 91 234 235 237 238 239 241.

ప్రిలిమినరీ అండ్ ఫైనల్ లో 3 తరగతిలో ఉత్తీర్ణులైనది 58 నెంబరు వారొక్కరే

ఫైనల్ 2 తరగతి 7 8 247 250 251

3 తరగతి 59 60 92 93 113 246 252 254

భాషాప్రవీణకు

ప్రవేశపరీక్షలో ఉత్తీర్ణులయినవారు 25 26 27 28 30 33 34 35 36 37 41 44 46 47 48 49 52 80 81 105 107 108 157 158 160 161 162 163 166 167 170 172 175 176 177 178 179 180 181 182 183 184 186 187 188 189 190 191 192 194 196 197 200 201 202 203 204 205 206 208 209 210 212 213 214 215 216 217 218 220 221 222 224 225 226 227 228 229 230 232 233 309 311 312 313 314 316 318 319 320

భాషాప్రవీణ

ప్రిలిమినరీ 11 12 13 16 62 63 64 65 66 67 70 115 117 122 125 129 132 257 258 259 260 261 262 264 271.

తెలుగులో 14 118 119 124 256 274 275

ఒరియాలో 272 నంబరువారొక్కరే

సంస్కృతంలో 96 128 133 277 278

ప్రిలిమినరీ అండ్ ఫైనల్ రెండవతరగతిలో ఉత్తీర్ణులయినవారు 19 71 99 135.

మూడవ తరగతిలో ఉత్తీర్ణులయినవారు 72 74 98 100 101 279 280 281.

ఫైనల్ రెండవతరగతిలో 289 298 నెంబర్ల వారున్నూ

మూడవతరగతిలో 20 76 136 138 140 283 284 286 287 288 290 294 296 299 నంబర్ల వారున్నూ ఉత్తీర్ణులయారు

తెలుగులో 21 75 77 78 103 137 139 141 142 143 144 145 146 147 148 151 152 153 282 285 295 300 301 302 303.

ఒరియాలో 305 నంబరువారొక్కరే.

సంస్కృతంలో 79 104 292 297 298

మదరాసు రేడియో

మే 11 తేదీ ఆదివారము

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 7.30 రికార్డులు 8.0 ఆంగ్లమున వార్తలు 8.30 రతన్ రికార్డులు. 9.0 దక్షయజ్ఞం (మళయాళంలో కార్యక్రమం) మ॥ 12.30 రికార్డులు 1.0 ఏ. ఐ ఆర్ ఆర్కెస్ట్రా 1.30 ఆంగ్లమున వార్తలు. 1.40 రికార్డులు. 2.15 పిల్లలకై తెలుగులో ప్రసారం. 3.0 పాలండి చ్లం అయ్యంగార్ సా॥ 4.0 రికార్డులు. 5.30 కే కారదాంబాళ్ 6.0 ఆంగ్లమున వార్తలు 6.20 యం వెంకటస్వామి నాయుడు (గోటువాద్యం) 7.0 ఆలమేలు వెంకట్రామన్ 7.15 కాంతాఆప్టే రికార్డులు. రా॥ 7.45 యస్ బాలసుబ్రహ్మణ్యం 8.15 శిష్టు బ్రహ్మయ్య శాస్త్రి (ఫిడేలు) 9.0 ఆంగ్లమున వార్తలు. 9.40 రికార్డులు.

మదరాసు వి. ఉ॥ 7.10, మ॥ 2.5; సా॥ 7.15 తెలుగులో వార్తలు సా॥ 6.30 గ్రామీణులకై తెలుగులో ప్రసారము. 7.30 శ్రోతలపరిచయము 9.15 యస్ చన్నకేశవయ్య 10.0 రికార్డులు

తిరుచినాపల్లి

సా॥ 5.0 రా॥ 8.0 మధురకాము అమ్మాళ్ (వీణ) సా॥ 7.0 వి కమల రా॥ 8.30 ఆర్ సుబ్రహ్మణ్యం రా॥ 9.45 టి యస్. వెంకటాచలంపిళ్ళ (ఫిడేలు) 10.0 రికార్డులు.

హైదరాబాదులో అల్లరులు

శ్రీ జయప్రకాశ్ అరెస్టు పర్యవసానము

హైదరాబాదు, మే 8 నేటి ఉదయము శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారి అరెస్టు, బహిష్కరణ పర్యవసానంగా నేడు హైదరాబాదు నగరములో అనేక ప్రదర్శనలు జరిగెను. జనసమూహములు రాళ్లు రువ్వుటవల్ల చాలా మందికి గాయములు తగిలెను. సాయంసమయమున స్థితిగతులు మరింత అధ్వాన్నమయ్యెను. హైదరాబాదు నగరములో కొన్ని భాగములందు రోజంతయు అప్పుడప్పుడు ప్రజలు రాళ్లురువ్వుచుండినట్లు తెలియవచ్చినది. సాయంత్రము 6 గంటలసరికి నగర మధ్య భాగమునను సుల్తాన్ బజారు ప్రాంతమును పోలీసులు చుట్టివేసిరి. గొప్ప జనసమూహములు పోలీసులపై రాళ్లురువ్వుచుండిరి చాలా మందికి గాయములు తగిలినట్లు తెలియవచ్చినది రాళ్లురువ్వుటవల్ల వీధులయందలి దీపములు పెడిపోవుటచే అల్లరులు జరిగిన ప్రాంతములో చాలాభాగము అంధకారబంధురమయ్యెను. ఒక ప్రభుత్వ రైల్వే బస్సును తగులబెట్టినట్లు తెలిసినది. నేటి సాయంకాలము సుల్తాన్ బజారు ప్రాంతములో రాళ్లు రువ్వుచుండిన జనసమూహములను చెదరగొట్టుటకు పోలీసులు అశ్రువాయువును ప్రయోగించిరి

పోలీసులకు సైనికుల మద్దతు

సుల్తాన్ బజారు ప్రాంతములో రాళ్ళవర్షము కురిపించిన జనసమూహమును అదుపులోనికి తీసికొనివచ్చుటలో పోలీసులకు మద్దతుచేయుటకుగాను నేటి సాయంకాలము 7 గంటలకు సైనికులను రప్పించిరి ఈ ప్రాంతములో బ్రిటిషుఇండియాలో 144 సెక్షనుకు సమముగ అసెంబ్లీ రోడ్డు 145 సెక్షను కొంతకాలము పూర్వము అమలుచేసియుండిరి

సికింద్రాబాదులో 4 పోలీసులకు గాయములు

సికింద్రాబాదునందలి కింగ్సువేరోడ్డులో నేటి ఉదయము జనసమూహములు రాళ్లు రువ్వుటవల్ల నలుగురు పోలీసులకు, వారిలో నొకనికి తీవ్రముగా గాయములు తగిలినట్లును, వారిని ఆసుపత్రికి చేర్చినట్లును తెలిసినది జనసమూహములను చెదరగొట్టుటకు పోలీసులు అశ్రువాయువును ప్రయోగించిరి

నేటి ఉదయము కింగ్సువేదిగల శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పతాకావందనోత్సవము జరుపవలసియుండుటచే అచ్చట చాలామంది ప్రజలు సమావేశమై యుండిరి. శ్రీ జయప్రకాశ్ గారి అరెస్టువృత్తాంతము తెలియగానే జనసమూహములు ప్రదర్శనలు గావించిరి. అటు తరువాత మరియొక జనసమూహము మార్కెటుస్క్వేరులో సమావేశమై కింగ్సువేపై పు వెళ్లిరి అచ్చట వారిని పోలీసులు చెదరగొట్టిరి అంతట జనసమూహములు పోలీసులపై రాళ్లురువ్వ వారం భించిరి తత్ఫలితముగా నలుగురు పోలీసులకు అందులో ఒకనికి తీవ్రముగా గాయములు తగిలినట్లు తెలిసినది పరిస్థితులిప్పుడు ప్రశాంతముగా నున్నట్లు తెలియుచున్నది ఈ సంఘటన జరిగిన ప్రదేశమునకు హైదరాబాదు పోలీసు కమిషనరు వెళ్లెను

వివిధ ప్రాంతములలో 145 సెక్షను

అల్లరులు జరిగిన ప్రాంతములలో అసెంబ్లీ రోడ్డు 145 సెక్షను అమలు చేయబడినది ప్రజలు ఒప్పులపై రాళ్ళవర్షము కురిపించి, వానిని పాడుచేయుచుండుటచేత బస్సుల సంచారము ఆగిపోయినది అర్ధరాత్రి యగుసరికి సుల్తాన్ బజారు ప్రాంతములో స్థితిగతులు అదుపులోనికి వచ్చినట్లు తెలిసినది. నేటినుండి మూడురోజులవరకు సికింద్రాబాదు నగరములో 145 సెక్షను అమలుచేయబడినది.

శ్రీ జయప్రకాశ నారాయణ్ గారి ప్రకటన

బొంబాయి, మే 8 నేటి ఉదయము హైదరాబాదులో అరెస్టుకాబడిన సోషలిస్టునాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారు వెంటనే నిజామ్ సంస్థానము నుండి వెడలగొట్టబడిరి. నేటిసాయంకాలము ఆయన బొంబాయివచ్చెను

హైదరాబాదు పోలీసులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారిని-ఆయన భార్య కూడ ఆతనితో వెళ్లెను-విమానాశ్రయమునకు తీసికొనివెళ్లి బొంబాయికి పర్లు విమానములో పంపివేసిరి.

తన అరెస్టు, బహిష్కరణకు సంబంధించిన వివరములు తెలుపుచు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారు ఈ క్రింది ప్రకటన గావించిరి —నిన్న మధ్యాహ్నము నేను హైదరాబాదు చేరితిని 10 తేదీ ఉదయమువరకు నేను సంస్థానములో నుండవలసియుండెను. విమానాశ్రయమువద్ద నాకై వేచియుండిన ఉత్సాహపూరితులగు మహాజనమును చూచినప్పుడును, హైదరాబాదునగరమునకు బోవు మార్గమందంతట యిరుప్రక్కల బారులు దీర్చినిలచియున్న జనసమూహమును జూచినప్పుడును నాకు అపరిమితమైన ధైర్యోత్సాహములు కలిగెను సాయంసమయమున నేను సికింద్రాబాదులో బ్రహ్మాండమైన సభలో ఉపన్యసించితిని

నేటి ఉదయము తేకువజామున దాదాపు నాల్గుగంటలకు నామిత్రుని గృహములో బసచేయుచుండిన నన్ను డిటెక్టివు పోలీసు కమిషనరు నిద్రనుండి లేపి, నేను వెంటనే సంస్థానమునువదలివెళ్లవలెనని నిజామ్ ప్రభుత్వము గావించిన ఉత్తరువును అందజేసెను నాఉపన్యాసములు తమ వైషమ్యమునకు కారణభూతము కావచ్చునని నోటీసులో తెలుపబడెను 'మీ ప్రభుత్వమువారి ఉత్తరువులను నేను శిరసావహింపజాలనందుకు చింతిల్లుచున్నాను ఎందువల్లనవగా, ఇతరప్రదేశములు భారతదేశములో యెట్లు అంతర్భాగములో అట్టులే హైదరాబాదుగూడ భారతదేశములో అంతర్భాగమని నేను తలచుచున్నాను ఇంతేగాదు, దేశములో యెచ్చటికిబట్టిన నచ్చటికి వెళ్లుట ప్రతిభారతీయుని ప్రాథమిక హక్కని నేను తలచుచున్నాను' అని నేను డిప్టీకమిషనరుతో చెప్పితిని. 'బసమిమ్ము అరెస్టుచేయుటకు, సంస్థానము పరిహద్దు ఆవలికి పంపివేయుటకు నాకు ఉత్తరువులు కలవు' అని డిప్టీ కమిషనరు ప్రకటించెను ముఖం కడుగుకొనుటకు, స్నానంచేయుటకు కొంచెము వ్యవధియిమ్మవలెనని నేను కోరితిని అరగంటలో నేను నాభార్యసిద్ధమైతి మిమ్మల్నలందరిని ఒకకారులో యెక్కించి సికింద్రాబాదునగరము యింకను నిద్రాముద్రితమైయున్న సమయమున తీసికొనివెళ్లి విమానాశ్రయమునకు తీసికొనివెళ్లి బొంబాయి వెళ్లు విమానములో మిమ్మల్ల నెక్కించెదను అని త్రోవలో మాకు తెలియజేసిరి విమానము బయలుదేరువరకు మమ్ము విమానాశ్రయమునకు కొంతదూరమునన్ను ఒక జాగీరునందలి ఒక ఇన్‌స్పెక్షన్ బంగాళాలో నుంచిరి విమానము బయలుదేరు సమయమున మమ్ము విమానాశ్రయమునకు తీసికొనివెళ్లి ఒక విమానములో నెక్కించిరి. ఆ విమానములో మేము మధ్యాహ్న సమయమున బొంబాయి చేరితిమి

నా ఉపన్యాసములు మతవిద్వేషమును కలుగజేయునని నాపై జారీ చేయబడిన నోటీసులో తెలుపబడిన కారణము వారికి అనుకూలముగానున్న ఒక సాకుమాత్రమే గాని అన్యంకాదు. నా ఉపన్యాసములో నేను ముఖ్యంగా ప్రజాసత్తాకమును గూర్చియు, స్వాతంత్ర్యమునుగూర్చియు, భారతదేశ ఐక్యమునుగూర్చియు ప్రస్తావించితిని. నా పర్యటనమున స్వాతంత్ర్యశక్తులను, దేశభక్తిని పెంపొందించు అవకాశముండెను. ఇట్టి పర్యటనమునకు అనుమతించుట ఉపద్రవకరమగుటచే వారు నా పర్యటన జరుగకుండ చేసిరి. గాని మతద్వేషము కలుగనను ఊహపై ఆధారపడియున్న భయములల్ల గాదు.

ఇందు విషయమున నేను ముందు గైకొను చర్యవిషయమై నాకు నిశ్చితమైన భావములు లేవు హైదరాబాదు స్టేట్ కాంగ్రెసువారియొక్కయు, సోషలిస్టువర్గముయొక్కయు సలహాకై వేచియుండవలెను. ఇప్పటికి మరల నేను వెళ్ళగోరుచున్నాను ఈమాట, ఎవ్వరికి కృత్రిమమైన సాకులుండకుండుటకు గాను, నా ఉపన్యాసములలో మత విషయములను గూర్చి నేనెంతమాత్రము ప్రస్తావింపనని స్పష్టము చేయగోరుచున్నాను కాని హైదరాబాదు సంస్థానప్రతినిధులు వచ్చి నాతో మాట్లాడినమీదటనే యెట్టి నిర్ణయమైనను చేయవీలగును. ఒకటి రెండురోజులలో హైదరాబాదు సంస్థాన ప్రజల ప్రతినిధులు యిచ్చటికి రావచ్చును."

హైదరాబాదు ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు మే 8 కాంగ్రెస్ సోషలిస్టు నాయకుడగు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గారి అరెస్టుకు కారణములు వివరించెనచు హైదరాబాదు ప్రభుత్వమువారు ఈ క్రింది ప్రకటనగావించిరి —జయప్రకాశ్ నారాయణ్ గారు హైదరాబాదులోనికి ప్రవేశించుటకు నిజామ్ ప్రభుత్వమువారు యెట్టి ఆటంకములు కల్పించియుండలేదు దరఖాస్తుప్రకారము హైదరాబాదునగరములోనూ, వరంగల్, గుల్బర్గా, రైచూరులలోనూ ఉపన్యసించుటకు యెట్టి ఆటంకములు కల్పించి యుండలేదు ఇప్పటికి సికింద్రాబాదునందలి కార్యాలయమైదానములో ఆయనగావించినబహిరంగోపన్యాసము భావమును పురస్కరించుకొని ప్రభుత్వమువారు ఆయనను హైదరాబాదు రక్షణనిబంధనల ననుసరించి అరెస్టుచేయవలసినవారైరి. ఆ ఉపన్యాసములో ఆయన ఘనతవహించిన నిజామునిమయమై ఆక్షేపణీయమగు ప్రస్తావనగావించెను ఆయన ఉపన్యాసమునందలి కొన్నిభాగములు దౌర్జన్యమునకు పురికొల్పునట్టివిగాను, మతద్వేషము పురికొల్పునట్టివిగాను వుండెను. వెలుపలనుండివచ్చిన ఒక మహాశయుడు సంస్థానమువారు చూపిన ఉదారభావమును జరుపయోగపరిచినందులకు ప్రభుత్వమువారు చింతిల్లుచున్నారు కనుక శాంతిభద్రతా రక్షణకై వెంటనే చర్య గైకొనబడినది శాంతిభద్రతలు సర్వదా రక్షణీయములై యున్నవి.

లీగు దౌర్జన్యానికి ఎదురుదెబ్బ

జల్మేపఖూన్ సంఘస్థాపనము

లాహోరు, మే 8 "దౌర్జన్యాన్ని, భయకారణాలను నిగ్రహించడానికి సాయుధబలము అవసరమని విశ్వసించేవారున్నూ, ముస్లిములీగు దౌర్జన్యానికి గట్టిగా ఎదురుతిరిగిన పఠానులున్నూ "జల్మేపఖ్‌తూను" అనే పేరుతో కొత్తగా సాయుధ రక్షకసంస్థను ఒకదానిని నెలకొల్పినారు," అని ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ చెప్పినాడు "ఖుదాయి ఖిద్మత్‌గార్ సంస్థనున్నూ, ఈ జల్మేపఖ్‌తూను సంస్థనున్నూ సంబంధము ఏమీలేదు, జల్మేపఖ్‌తూన్ ఒక స్వతంత్రసంస్థ"

"నేను ఇంకా అహింసాపద్ధతినే నమ్ముతున్నాను దేశానికి అంతటికీన్నీ అందులో ప్రత్యేకముగా సరిహద్దు రాష్ట్రానికిన్నీ అహింసా పద్ధతివల్లనే లాభిస్తుందని నేను గట్టిగా నమ్ముతూఉన్నాను. దౌర్జన్యమువల్ల లాభముఉండదు. అది ద్వేషాన్ని పురికొల్పుతుంది అహింసాపద్ధతివల్ల ప్రేమ వ్యాపిస్తుంది మూడున్నర మాసాల నుంచీ నేను బీహారులో ఉన్నాను వారాష్ట్రములో లేను. లీగు దౌర్జన్యాలకు నా ప్రజలు చాలా ఆందోళనపడ్డారు వారికి దౌర్జన్యము చేయవలెననే ఆలోచనలు పుట్టినవి అందువల్ల నా ప్రచారకులను అందరినీ సమావేశపరచినాను. నేను నా అహింసాపద్ధతిని మార్చుకోను అని చెప్పినాను. అందువల్ల దౌర్జన్యాన్ని విశ్వసించేవారు అందరున్నూ ఆ విషయము బహిరంగముగా చెప్పవలసిందని కోరినాను మనసులో విషయాన్ని మనుష్యులకు తెలియకుండా దాచిపెట్టరుచున్నాను కాని భగవంతుడిదగ్గిర దాచిపెట్టలేరు మనసా ఎట్లా నమ్ముతూఉన్నారో ఆవిధముగా ప్రవర్తించవలసందని వారితో చెప్పినాను.

దేశములో నెమ్మదిగా ఉండడము కోసమున్నూ, దేశాన్ని రక్షించడము కోసమున్నూ, ప్రస్తుత స్థితిగతులలో దౌర్జన్యానికి దౌర్జన్యముతోనే సమాధానము చెప్పవలెనని చాలామంది అభిప్రాయపడ్డారు. దౌర్జన్యముతో దేశాన్ని దుండగులపాలు కాకుండా సంరక్షించే సంస్థ ఒకటిఉండి తీరవలెనన్నారు ఈ విధముగా జల్మేపఖ్‌తూను సంస్థ పుట్టింది ఆ సంస్థ ఉద్దేశము ఆత్మరక్షణము దండెత్తడముకాదు జల్మేపఖ్‌తూను దౌర్జన్యాన్ని నమ్ముతూ ఉంది నేను కలసి పనిచేసే ఖుదయిఖిద్మత్‌గార్ సంస్థ అహింసను విశ్వసిస్తూ ఉంది మేము అహింసావాదులము

"జల్మేపఖ్‌తూను వాలంటీరు దళము ఎరుపులో ముదురురంగు యూనిఫారాలు ధరిస్తున్నారు తుపాకులతో ఉంటారు ఈ సంస్థను కేంద్రశాసనసభాసభ్యుడు ఖాన్ అబ్దుల్ గనీఖాన్ స్థాపించినాడు ఈయన ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ పెద్దకొడుకు. ఆమెరికాలో చదువుకొన్నాడు ఈ మధ్యనే స్టాక్‌హాం నగరములో జరిగిన ప్రపంచ ఆహారసమావేశానికి వెళ్లివచ్చినాడు.

ప్రివిలేజి కమిటీ నుండి చర్చిల్ రాజీనామా

— లండన్, మే 8 కామన్సు సభకు సంబంధించిన ప్రివిలేజెస్ కమిటీ (సభ్యుల హక్కులను పరిరక్షించే సంఘం) సభ్యత్వానికి కన్సర్వేటివ్ పార్టీ నాయకుడు విన్‌స్టన్ చర్చిల్ రాజీనామా నిచ్చాడు

"ప్రధాని క్లిమెంటు అట్లీగాని, సభానాయకుడు హెర్బర్టుమారిసన్‌గాని ముందు ముందు యీ కమిటీలో ఉండకుండా, యీకమిటీ హోదాను మార్చివేయ దలచారు గనుక నేను యిందులో నుంచి రాజీనామా నిస్తున్నాను అని చర్చిల్ తెలియజేశాడు పార్లమెంటులో ప్రముఖులుగాని కార్మికప్రతినిధులు ఇద్దరిని యీ కమిటీసభ్యులుగా నియమించినపుడు, చర్చిల్ తీవ్రంగా అభిక్షేపించాడు.

ఈసందర్భంలో అట్లీకి చర్చిల్ ఒక లేఖవ్రాస్తూ, కమిటీ హోదాలో చేసిన యీమార్పు ఫలితంగా కమిటీ అధికారాన్ని యీమార్పు కొంత తగ్గించకుండా ఉండదని ఆలేఖలో తెలియజేశాడు

చర్చిల్ లేఖకు అట్లీ సమాధానం వ్రాస్తూ, "15 ఏండ్లపాటు యీకమిటీలో సభ్యుడుగా, 5 ఏండ్లపాటు యీకమిటీకి అధ్యక్షుడుగా ఉన్నాను ఈకమిటీ హోదాను మార్చడంగాని, అధికారాన్ని తగ్గించడాన్ని గాని నేను చేయలేను" అని తెలియజేశాడు.

మెడగాస్కర్ గవర్నర్ జనరల్‌ను వెంటనే తొలగించాలి

ఫ్రెంచిఎసెంబ్లీలో ఎం ఆర్ పి సభ్యుని ప్రకటన

ప్యారిస్, మే 8 'మెడగాస్కర్ గవర్నర్ జనరల్ డి బోపెట్‌ను వెంటనే పదభ్రష్టుణ్ణిచేసి స్వదేశానికి పిలిపించాలి అని ఫ్రెంచి నేషనల్ ఎసెంబ్లీలో యం' ఆర్ పి ప్రతినిధి డ్యూవ్యూ కోరాడు

మెడగాస్కర్ దీవిలో ప్రజావిప్లవం ప్రారంభమై యిప్పటికి షుమారు ఆరువారాలైంది. విప్లవం తుదిఘట్టం చేరుకొన్నదని ఎంచుమించు యిప్పటికే నమ్మకమేయిందని ఫ్రెంచి ప్రభుత్వాధికారులు తమ ఆశాభావాన్ని వ్యక్తంచేస్తునే ఉన్నారు ఇవ్వాళ మెడగాస్కర్ విప్లవాన్ని గురించి నేషనల్ ఎసెంబ్లీ (ఫ్రెంచి పార్లమెంటు)లో చర్చజరిగింది

ప్రభుత్వాధికారులు అక్కడిపరిస్థితి అదుపూరితంగ ఉన్నదని ప్రకటిస్తున్నప్పటికి చర్చా సందర్భంలో సభ్యులుమాత్రం మెడగాస్కర్ పరిస్థితి చాలా విషమంగా ఉన్నదనీ, అక్కడ శాంతిభద్రతలు నెలకొనడానికి యింకా కొంతకాలం పడుతుందని వెల్లడించారు.

మెడగాస్కరులోని ప్రభుత్వోద్యోగులు చాలా అసమర్థత ప్రదర్శిస్తున్నారని, గవర్నర్ జనరల్ పట్టిచేతగానివాడని దూరదృష్టి లేనివాడని అక్కడి విప్లవం ప్రజ్వరిల్లకమునుపే దానిని మొదలంటా త్రుంచివేయ లేకపోయాడని అందుచేత ఆయన్ను పదభ్రష్టుణ్ణిచేసి వెంటనే యింటికి పిలిపించాలని యం. ఆర్ పి ప్రతినిధి డ్యూవ్యూ కోరాడు

తరువాత రాడికల్ పార్టీ ప్రతినిధి హెన్రి కెయిల్లవెట్ చీర్చలో పాల్గొంటూ, యుద్ధం ముగిసినవాటినుండి ఫ్రెంచి యూనియన్ అనుసరిస్తున్న విధానాన్ని నిశితంగా విమర్శించాడు ఫ్రెంచివలస రాజ్యాలలో అశాంతికి అరాజకానికిమూల కారణం, అక్కడ కొందరు అజేవృత్తిగా పెట్టుకొని పాగిస్తున్న ఆందోళనేనని ఈయన అన్నాడు ఈమాటనేసరికి కమ్యూనిస్టు బెంచీలనుండి ఆక్షేపణలు బయలుదేరాయి ఇప్పుడు నిర్బంధంలోఉన్న మెడగాస్కర్ డిప్యూటీలను గురించి మాటలాడుతూ, వాళ్లను అరెస్టుచేయడానికి బదులు, అసలు వాళ్లు ఎన్నిక అవకుండానే చేసినట్లయితే బాగుండేదని యిల్లా వాట్ అన్నాడు

మెడగాస్కరు పరిస్థితి

స్థానిక సైన్యదళాలకు సహాయభూతంగా పెరాషూటు సైన్యాలను ఫ్రెంచిప్రభుత్వము పంపినప్పటికి, అక్కడి విప్లవదారులను అణచేటంతబలం ఫ్రెంచి సైన్యాలకు చేకూరలేదని తెలుస్తోంది తిరుగుబాటుదారులు గొరిల్లా యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు ఫ్రెంచి గస్తీదళాలు తమ తమ స్థావరాలకు మరలివెళ్లగానే, సాయుధులైన మురాలు, గ్రామాలు దోచడానికి తగులబెట్టడానికి తయారవుతున్నారు. మెడగాస్కర్ దీవిలో తూర్పుదిశగా పొరగంచీవాప్రాంతంలో 50 మైళ్ల పొడుగున, టెనానారైవ్ నుండి టమాటేవ్‌వరకు ఉన్న రైలుమార్గం వెంబడి పరిస్థితి క్లిష్టంగా ఉంది ఈ ప్రాంతంలో దాదాపు 6 వేలమంది తిరుగుబాటుదారు లున్నారు వారు 200 తుపాకులతో సాయుధులగ ఉన్నారని తెలుస్తోంది

ఫ్రెంచి సైన్యాలు యింకా ఎక్కువగా మెడగాస్కర్‌కువచ్చి యీఅంతిమ చర్యలు ప్రారంభింప నున్నదని తెలుస్తోంది.

ఏ. ఐ. సి సి కార్యాలయములో విద్యార్థి శాఖ

అలహాబాద్, మే 7 అ భా కాంగ్రెస్ కమిటీ కార్యాలయములో విద్యార్థుల శాఖ నొకదాని నేర్పరుచుటకు చర్యలు కైకొనబడుచున్నవని తెలియుచున్నది ఈ క్రొత్తశాఖ కార్యస్థానము మద్రాసులో శ్రీజి రామచంద్రన్ గారి అధీనమున నుండును ఈ శాఖ కార్యకలాపములను సాగించుటకు శ్రీ రామచంద్రన్ గారు నియోజించిన ఒకడు ఏ ఐ సి సి. కార్యాలయములో నియమింపబడును

న్యూయార్కు దూది మార్కెటు

న్యూయార్కు, మే 8

మే	36 48/36 49
జూలై	34 32/34 34
అక్టోబరు	29 33/29 37
డిసెంబరు	28 39/28 39
జనవరి	27 93/27 93
మార్చి	27 80/27 80
మే	27 24/27 24
జూలై	26 68/26 68.

మిడ్లింగ్ హోజరు	57 00
అక్టోబరు (గరిష్ఠధర)	29 88
(కనిష్ఠధర)	29 81

మే వాయిదా ధరలు

నేటి ప్రారంభం కెం	29 58
నిన్న	29 20
ముగింపు కెం	29 38
నిన్న	29 68

మదరాసు ధరలు

మదరాసు, మే 9

వేరుసెనగ: (581 పౌ 1-8 ఎక్సు కోస్టా గిడ్డంగులు) క్రొత్తరకం మెంబిక్ (నెల్లూటాప్పుతో పచ్చ) పప్పు 131-0 0 132-0-0 (వ్యాపారంలేదు)

వేరుసెనగనూనె ఇంగ్లీషుకాండి (500 పౌనుగులకు.) 1-8 చెక్కరకం

ఎక్సుమిల్లర్ (నెల్లూటాప్పుతో పచ్చ) మదరాసు, కెల 280 6 0 282-0-0.

పెంకాయనూనె 88 పౌ సుగలదబ్బా ..

ఆముదము మిల్‌డిలెవరి ఎక్సుమిల్లరు టర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది రు 625-0-0.

పంచదార

½ అండర్ శీతావగర్ 50-4-8

బంగారు - బండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పరగను 1-8 ఎద్దర్థ బొమ్మ కెల 71-6 0 పెట్లాబంగారు తులం 109 12-0 మూపబంగారు 108 4-0 పీపాలకి తులం 100 8 (రెడి) 172-0-0 తులం బండి 1 8 1-12-0.

చిత్రకోట అస్తమా స్పెసిఫిక్

(పరిశుద్ధమైనది-రిజిష్టరు చేయబడినది)

(3 6 47) పొడమివాడు ఒక్క హెరాడు తీసుకొనిన ఉపశమనము పూర్తిగ వయ మగును వెంటనే ఇంగ్లీషులో వ్రాయవలెను

Kr BADRINATH SINGH
SHUBH CHINTAK KARYALAYA
Chitrakot (U P)

ఇండియన్ బ్యాంక్ లి.

ఈ బ్యాంకుయొక్క హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను ఇపుడు సీజన్ డిపాజిట్లు రు 10,000/-లు అంతకు పైమొత్తములకు, మూడు మొదలు నాలుగు సెలలవరకు యీ దిగువ వడ్డీ రేటుకు తీసికొనబడును.

3 నెలలకు సాలుకు 2¼%

4 నెలలకు ,, 2½%

అటువంటి డిపాజిట్లు 1947 సెప్టెంబరు 30 వ తేదీ తరువాత నిలవవుండ నీయబడవు

ఎస్. గోపాల అయ్యర్,
సెక్రటరి, మద్రాసు.

IBN/102

CATARACT

Try Degon's EYE CURE (Regd guaranteed Specific for CATARACT and all other eye troubles No risk Thousands cured without operation Safe sure world-wide reputed and tested Success guaranteed Particulars free Price Rs 3 Postage As 12 Please Correspond in English
KAMALA WORKS (A P)
Panchpota, Bengal

కుష్ఠ ★ బొల్లి

వగైరా మేహవ్యాధులకు చెగ నమాలు వ్యాధులకు గ్యారంటీ రిజిస్టు కాబడినది. డా. కె. రెడ్డి బ్రా బాబు. ఏ రెడ్డి అండ్ కో. (రిజిస్టర్డు) గోలుకొండ మార్కుగోలరిజిలా

మోడరన్ ట్విన్ ఎంజిన్ లగ్జరీ లైనర్లలో ఆకాశప్రయాణం చేయండి



వారానికి మూడుసార్లు సర్వీసు

కలకత్తా నుండి — మంగళ, శుక్ర, ఆదివారములు

బెంగుళూరు నుండి తిరుగు, — బుధ, శని, సోమవారములు

చార్జీలు.

కలకత్తా - విశాఖపట్టణం రు. 126/-	విశాఖపట్టణం - మద్రాసు రు 110/-
కలకత్తా - మద్రాసు రు. 235/-	విశాఖపట్టణం-బెంగుళూరు రు 173/-
కలకత్తా - బెంగుళూరు రు 270/-	మద్రాసు - బెంగుళూరు రు. 40/-

తిరుగు ప్రయాణపు చార్జీలో మాత్రమే 10% తగ్గింపు

ఎయిర్వేస్ (ఇండియా) లిమిటెడ్,
51, స్ట్రీట్ హౌస్, కలకత్తా,
ఫోను Cal. 868, బుకింగుకు కలకత్తా 3194 Ext 28

బుకింగ్ సెంటర్లు.

కలకత్తా - వాటర్లూస్ట్రీట్, గ్రేట్ ఈస్టర్న్ హోటల్, ఎతన్సీ

వైజాగ్ - జేమ్స్ ఫ్లీట్ లిమిటెడ్ { టెలిఫోను, వైజాగ్ 80 గ్రామ్సు Mercator

మద్రాసు - ట్రావెల్సులిమిటెడ్, 9 మౌంట్ రోడ్డు ఫోను-మద్రాసు 84036

బెంగుళూరు - వెస్టెండ్ హోటల్, హైగ్రౌండ్సు

మేము చెప్పేది ప్రకటనాడంబరం కాదు

"ఇంతవరకూ తెరపైకి రాని గొప్ప ప్రేమగాథ"

అంతా వాస్తవమైనది

వమిక్ అజ్రా

(హిందీ)

(WAMIQ AZRA)

నజీర్ - స్వర్ణలత

సంగీతము — ప్రేమ — మంచి వినోదము

10-5-47 నుండి

వెల్లింగ్‌టన్ (మద్రాసు) లో

బెంగుళూరు సిటి హిందీ పిక్చర్సు రిలీజు



ప్రకటన

కాన్సెంచుటలేదు

ఇమిమూలమున రోగియగోరడ

మేమనగా, బళ్లారిజిల్లా ఆదోని వాస్తవ్యుడు బసవరాజు అనే 19 సంవత్సరాల వాడు (శుక్రవారం) 27-4-47 నుండి కాన్సెంచు లేదు కుడికాలు, కుడిచేయి సన్నగిల్లినవి. కుంటివాడు, కన్నడము సరిగా మాట్లాడలేడు కోలముఖము, లావుముక్క గోధుమ వర్ణముగా ఉండును. ఇతనిజాడ యీ క్రింది విలాసానికి తెలిసిన వారిచ్చగలరు

(సం) బి. సిద్ధబసప్ప,
కిలిచనపేట, ఆదోని.

అస్మాకము

విసిరిగకుండుట కుట్టు మిషనులు

బాగాపనిచేయునవి మద్రాసులో నెం.9, మౌంటరోడ్డుమీద మే 15 తారీఖు సోమవారం మొదలు 15వ తారీఖువరకు ప్రైవేటు ట్రేడ్‌ద్వారా అమ్మబడును. ఎలెక్ట్రికల్ బల్బులు, స్పేరుపార్టులు మొదలునవి కూడా అమ్మబడును. పై అడ్రసుమీద మల్లిక్‌గారిని కలుసుకొనుడు.

రెడీస్టాకు లాహోరు ఎక్సుపెల్లర్లు

ఆయిలు ఎక్సుపెల్లర్లు, ఆయిల్ యింజన్లు, ఫిల్టరు ప్రెస్సులు అమ్మకమునకు సిద్ధముగా వున్నవి. వివరములకు —

మేడికొండ బలరామయ్య,
మర్చెంట్సు & ఏజంట్సు, రాజమండ్రి

తెండరు నోటీసు

పుతిల పేట - నాయుడుపేట రోడ్డు 54/2-4 మైలురాయి వద్ద, కాళహస్తి దిరిగి స్వర్ణముఖి నదిపై వంతెనలో పాడయిన భాగమును తిరిగి కట్టుటకు సీల్డు టెండరు 15-5-47 తేది సాయంత్రం 3 గంటలవరకు చిత్తూరు డివిజనల్ ఇంజనీరు (హైవేస్) వారిచే తీసుకొనబడును.

కంట్రాక్టు విలువ సుమారు రు 95,000/-లు కంట్రాక్టును సరించిన మిగతా వివరాలు ఈ దిగువవారి ఆఫీసులో ఏ పని రోజు సాయం ఆఫీసు వేళలో తెలుసుకొనవచ్చును.

(సం) పి. ఎల్. సుబ్రహ్మణ్యం,
డివిజనల్ ఇంజనీరు, చిత్తూరు, 8-5-47

గాంధీ జోస్యులు

భవిష్యత్తు గురించి 5 ప్రశ్నలకు బదులు రు. 2-0-0 వి పి అదనం 0-5-0. ఆయుర్వేదరత్న అద్భుత యంత్రం. రు 3 జాతకవశాత్ శేష జీవితాయుర్దాయకాలం వృత్తి తెలుపగలదు
హనుమాన్ ఆశ్రమం తిరుత్తణి M S M

అనేకసంవత్సరాలుగా భారతవారి మనసులకు విశ్వసనీయముగా సేవ చేసి లోధ్ర వృక్షముగా అదరణ పొందగిన గగ్గాళ్ళ శిరోమణి క్రోధి సమసే వ్రతిష్ఠ వర్ధించి స్థిర పరచుకొన్నది.

లోధ్రమ వారితో మంచి ఆరోగ్యమును మేలిమూచికొనుడి

కేసరికుటీరము లిమిటెడ్,
మద్రాసు 14.
ఒరిస్సా, సైజాన్ డొమినియన్సు, ఆంధ్రదేశాలు
తమిళనాడులకు ఏజెంట్లు
సీతారామ జనరల్ స్టోర్సు,
బరంపురం, సికింద్రాబాదు, బెజవాడ, మధుర.

రుష్ణ బొల్లి

తుంగాదుంక మూడ్డ గారంటీ చికిత్సతో దూరమవుతుంది. యస్. సుబ్బారావు - 5 [illegible]

Edited Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press [illegible] Madras

భారతదేశ ఐక్యతను భగ్నం చేసేందుకు బ్రిటిష్‌వారి యత్నం

సికిందరాబాద్‌లో జైప్రకాశ్ ఉపన్యాసం

హైదరాబాద్ (దక్కన్), మే 8 "కామన్ పరిస్థితులు ప్రతికూలించినందువల్లనే బ్రిటిషువారు భారతదేశంనుంచి వైదొలగుతున్నారు అయినా, పాకిస్థాన్‌ను బలవన్నిచే, అది యేర్పడినే అక్కడి స్థావరాలూ, విమానాశ్రయాలూ పొందవచ్చుననీ, సోధములూ, జనపదారాధనలు చేసినందుకు బదులుగా అక్కడి పాక్టరీలు నిర్మించుకొనే అవకాశం పొందవచ్చుననీ వారు ఇంకా ఆశిస్తూనే వున్నారు." అని భారత సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జైప్రకాశనారాయణగారు నిన్న సాయంత్రం సికింద్రాబాదులో పెద్ద సభలో ఉపన్యసించారు.

బ్రిటను, మునిసిపలిసనూ, సంస్థానాధీశ్వరులనూ ఉపయోగించుకొని భారతదేశ ఐక్యతను భగ్నంచేయడానికి కాయకల్పకులు ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు. 1942 కాంగ్రెస్ ఉద్యమం, బ్రిటిష్‌వారిని వెళ్లగొట్టిన తర్వాత హిందూ రాజ్యం స్థాపించడానికి ఉద్దేశించబడిందన్న జిన్నాగారి ప్రకటనను పురస్కరించుకొని జైప్రకాశ్‌గారు జిన్నాగారితో మనకు మరొక 'మిర్జాఫర్' దొరకాలనీ, భారతదేశంలో బ్రిటిషువారి ఆధిపత్యం నిలిచేందుకు జిన్నాగారు తోడ్పడుతున్నారనీ అన్నారు. జిన్నాగారు భారతస్వాతంత్ర్యప్రాప్తికి అవరోధాలు కలిగిస్తున్నాడన్నారు ఆయనగారి బ్రిటిషు స్నేహితులు ఎక్కడికక్కడికే అన్న ధోరణిని భారతదేశమీద ఎంతవరకు పోలైనే అంతేఅధికారం నెలకొలిపించడానికి జిన్నాగారిమీద, సంస్థానాధీశ్వరులమీద ఆధారపడివున్నారన్నారు. 1942 ఉద్యమంతో ఉద్భవించిన సమాంతర గవర్నమెంటు బ్రిటిషువారి కళ్లు తెరిపిస్తే కడిపెట్టు చేసిందనీ, భారతదేశంమీద అధికారం నిలుపుకొనడానికి ప్రయత్నిస్తే వారంటే యీదేశంలో ఇప్పుడున్న కొద్ది సద్భావమూ పూర్తిగా నశిస్తుందని వారు గ్రహించేటట్లు చేసిందనీ అన్నారు.

బ్రిటిషువారి ఉపసంహరణకు, సైన్యంలోనూ, కార్మికులలోనూ కలిగిన నవ్య చైతన్యమూ రెండవ ప్రపంచ యుద్ధంవల్ల బ్రిటన్ 8 వ తరువాత రాజ్యంగా దివాలా పోవడమూకూడా కారణమేనని చెపుతూ జైప్రకాశ్‌గారు ఇట్లా అన్నారు. బ్రిటిషువారు భారతదేశంనుంచి వైదొలగుతారంటే ఆసిగూనుంచే వైదొలగుతారన్న మాట. అయినప్పటికీ, బ్రిటిషువారు శాశ్వత స్థావరాల నిమిత్తమూ వర్తకవాణిజ్యాలకోసము భారతదేశములో తాము ఆధీనంలో వుంచుకోదగినంత ప్రదేశాన్ని అట్టే పెట్టుకోవడానికి ప్రయత్నిస్తారు. కాంగ్రెసు అధికారంలో వున్న కొన్ని రాష్ట్రాలలో బ్రిటిషువారి కట్టి స్థానము ఉండివున్నది గనుక కాగా వారు, కాంగ్రెసు పలుకుబడి తక్కువగా వున్న రాష్ట్రాలలో స్థిరపడడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయత్నం ఎంతవరకు ఎసుతుందో కాలమే చూపుతుంది స్వార్థంకోసం తప్పితే బ్రిటిషువారు పాకిస్థాన్ సమర్థించడంలో అర్థం లేదు.

పాకిస్థాన్ యేర్పడడం తప్పని సరి అయితే, పంజాబు, బెంగాల్ రాష్ట్రాల విభజనకూడా తప్పనిసరే తలలేని మొండెంవలె వుండే పాకిస్థాన్, బ్రిటిషువారి సాయితాళకుండా మనలేదు.

1948 జూన్ నాటికి భారతదేశంలో అధికభాగం స్వతంత్రమౌతుంది. మరి భారతదేశం యావత్తూ స్వతంత్రమవుతుందో కాదో స్పష్టంకావడంలేదు దేశంలో కొన్ని భాగాలు స్వతంత్రంగానూ, మరి కొన్ని అస్వతంత్రంగానూ ఉండడం నిశ్చయంగా వుంటుంది

తర్వాత జైప్రకాశ్ నారాయణగారు సంస్థానాలను గురించి ఇట్లా ఉపన్యసించారు 1948 జూన్ తర్వాత స్వతంత్రులుగా వుండవలసిందని సంస్థానాధీశ్వరులను ప్రోత్సహించడంద్వారా బ్రిటిషువారు సంస్థానాలపై తమ ఆధిపత్యం నిలుపుకోదలుస్తున్నారు. సంస్థానాల ప్రజలు భారత సమాఖ్యలో చేరాలని అభిప్రాయపడుతున్నట్లు బ్రిటిషువారికి తెలుసు. పాలకుడు ప్రజలను ధిక్కరించి నిలవజాలడని కూడా వారికి తెలుసు. కాగా కడపటి సాధనంగా పొలిటికల్ డిపార్టుమెంటు ద్వారా సంస్థానాధీశ్వరులను సమర్థిస్తున్నారు. కాని ప్రజలను కలకాలం బానిసత్వంలో ఉంచలేరు. నేడు కాకపోతే రేపు ప్రజలు తమ అభిమతానుసారం జరుపుకోగలరు ప్రజలకూ పాలకులకూ పోరాటం వస్తే [illegible] ప్రజలదే విజయం. [illegible]

29 బట్టలబేళ్లు బయటపడుట

జిల్లాటెక్స్‌టైలు ఆఫీసరు సోదా

చీరాల, మే 4: నిన్న సాయంకాలము గుంటూరుజిల్లా ఇన్‌స్పెక్టింగు అసిస్టెంటు టెక్స్‌టైలు విమానము శ్రీ కెతవరపు లక్ష్మీనరసింహంగారు టెక్స్‌టైలు ఆఫీసరు ఆదివారాయణగారితో ఈ వూరు వచ్చి విజ్జీస్టాల్ హోల్‌సేల్ డీలర్ల గోడౌన్లను రెండింటిని తనిఖీచేశారు. ఒక గోడౌనులో 16 మిలుసుడ్డలబేళ్లు, మరియొక గోడౌన్‌లో 13 బేళ్లు పరిమిట్ లేనివి పట్టుకొన్నారు. ఈ బేళ్లు కొంతకాలము క్రింద పొందుచేరిలో కొని ఈ వూరు తెచ్చి దాచిరట. అని యిప్పుడు బయటపడినవి. ఒక గోడౌన్ దారుని తనిఖీచేయుటకు తలుపులు తెరువమని కోరగా తాళములు లేవని ఏవో సాకుచూపిటలాయించిరట. అంతట ఆఫీసరుగారు పోలీసులను రప్పించి వారి సహాయముతో తాళములు పగులగొట్టి లోపలికి వెళ్లి అక్కడ వున్న బేళ్లను పట్టుకొన్నారు. రెండవవారు కొంత జాగు చేసిరి కాని తాళములు పగులకొట్టివలెనని యత్నించబోగా వారేవచ్చి తలుపులు తీశారు. సదరుబేళ్లు స్వంతదారులవద్ద ఉంచి వారివద్ద హామీ తీసుకొన్నారు. వర్తకులవద్ద ఆఫీసరుగారు వాజ్మూలములు తీసుకొన్నారు. ఈ విషయంలో టెక్సు టైలు అధికారులు వర్తకుల మీద చర్య తీసుకొనుటకు విచారించుచున్నారు.

హైస్కూలు పాతవిద్యార్థుల సమావేశము

చీరాల హైస్కూలు పాత విద్యార్థుల సంఘ కార్యనిర్వాహకసభ నిన్న శ్రీ మద్దులూరి నారాయణగారి అధ్యక్షతను జరిగింది ఈ సంవత్సరం పాత విద్యార్థుల వార్షిక సమావేశము 18 వ తారీఖున జరుపుటకు తీర్మానించారు. (స్వ.వి)

జంతుబలి ఆపుదల

తిరుపతి, మే 6. ఇక్కడజరిగే గంగమ్మజాతర సందర్భంలో జంతుబలినిషేధిస్తూ పురపాలకసంఘ స్థానిక ఆఫీసరు శ్రీ సుందరరాజులు నాయుడుగారు జిల్లా మునిసిపాలిటీలన్నిటా 250 నిబంధన నమోదించి ఉత్తరువులు చేశారు. దేవాలయ ధర్మకర్తలు, పౌరులు కోరినమీదట ఈ ఉత్తరువు చేయడమైనది. (స్వ.వి)

సారస్వత సమాజ వార్షికోత్సవం

గూడామల్లి, మే 6. శ్రీ మునుస్వామి నాయుడు స్మారకోన్నత పాఠశాల సారస్వత సమాజ వార్షికోత్సవము నిన్న శ్రీ లింగంరాజు గోపాలరావుగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ వేమంట సుబ్బారావుగారు వార్షికోపన్యాసం చేశారు.

బోర్డు సంస్కృత పాఠశాల వార్షికోత్సవము

కైకలూరు, మే 6. కృష్ణాజిల్లాబోర్డుగారు నిర్వహిస్తున్న కైకలూరు సంస్కృతోన్నత పాఠశాల వార్షికోత్సవము నిన్న జటాల్లక్ష్మీపురాణోత్తముగారి అధ్యక్షతను జరిగెను గుంటూరు, కృష్ణా, విశాఖజిల్లాబోర్డులు మాత్రమే యిట్టి సంస్కృతోన్నతపాఠశాలలనుండ పుచున్నవనీ, ప్రతి జిల్లాబోర్డును ఒక్కొక్క పాఠశాలను నడపుచోనవి ప్రాచ్యకళాశాలలకు ఫీడర్లుగా నుండెనవలెనని, ప్రస్తుతము ప్రాచ్యకళాశాలలకు తగినన్ని ఫీడర్లు లేవని అధ్యక్షులు నుడివారు.

నౌకాళీ పరిస్థితులు

డా॥ సయ్యద్ మహమ్మద్ ప్రకటన

పాట్నా, మే 7. నవకాళీ హిందువులు సుఖంగా నున్నారనిగాని, తమ సహమ్మదియసోదరులతో వారు సంపూర్ణ సమరసభావమునను, సఖ్యభావమునను వున్నారనిగాని, వారికి సంపూర్ణంగా విశ్వాసం కలిగినదనిగాని యెంత మాత్రమూ చెప్పలేము లేదు అని యిటీవల నవకాళీ వెళ్లివచ్చిన అభివృద్ధిశాఖ మంత్రి డా॥ సయ్యద్ మహమ్మద్‌గారు ఒక ప్రకటనలో చెప్పుచున్నారు, నవకాళీ, టిప్పారా పరిస్థితుల తారతమ్యమై వివాదములలోనికి దిగుటకు బదులు సరిహద్దు ముస్లిం నాయకులలో నొకరు నవకాళీ వెళ్లి మతోన్మాదం వీహారులలో చేసినట్లు మహమ్మదీయులకు పశ్చాత్తాపభావము కలుగునట్లు ఉభయమతములవారికి తొల్లింటివలె సఖ్యభావములకుటకుప్రయత్నించిన బాగుండునని ఆయన చెప్పుచున్నారు

అ. ప్రె.

ఉద్యోగుల మార్పులు

రా॥ బి॥ పి॥ సుబ్బారావుగారు, ఆరోగ్యశాఖ కార్యదర్శి 6 మాసాలు సెలవు పెట్టి [illegible]

వి. ఎస్. [illegible] రాష్ట్రీయ [illegible]

జమీందారీ భూముల అనధికార విక్రయాల

రెవిన్యూమంత్రి హెచ్చరిక

కొన్నపూరి, మే 7. రెవిన్యూ మంత్రి శ్రీ కళాపెంకట్రావుగారు ఒక ప్రకటనలో ఈ క్రిందివిషయాలను తెలియచేసిరి.

ఎస్టేట్లలో ఉన్నతి సౌకర్యాల నిమిత్తం వేరుపరచబడిన భూములను జమీందారులు అమ్ముకున్నారనీ చట్టవిరుద్ధంగా అవి వారు పడగొట్టి ధనం ఆర్జిస్తున్నారనీ ప్రభుత్వానికి ఫిర్యాదులు చేరినవి. జమీందారీ రద్దుశాసనం అమలు కాగలదనే భీతితో తత్ఫలితాలను పొందకుండా తప్పించుకొనడానికి కొందరు జమీందారులు అనధికార విక్రయాలు చేస్తున్నారు. ఇట్టి అనధికార విక్రయాలను ప్రభుత్వం రద్దుపరచగలదనీ, శాసనం అమలు కాకముందే ఇట్టి చర్యలు జరుగుతున్నందువల్ల దీనిని గూడా నేరాలుగా ఎంచి చట్టంప్రకారం విచారించడానికి చట్టంలో సౌకర్యాలు ఏర్పాటు చెయ్యగలదనీ, రైతులకు హక్కులు పోనిస్తే సరనీ ప్రభుత్వం హెచ్చరిస్తున్నది ఇట్టి అనధికార విక్రయాలు జరుగకుండా త్వరలో ప్రభుత్వం ఒక శాసనం చెయ్యగలదు.

రైతువారీ పట్టాదార్లు తమ భూములను స్వయంసాయంచేసే రైతులనువెళ్ళగొట్టి భూములను ఆక్రమించుకుంటున్నట్లు ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు రంగాగారు శ్రీ వెంకట్రావుగారికి న్యూఢిల్లీలో చెప్పిరి. పట్టాదార్లనుండి భూములను తీసుకుని ఎవ్వరికీ ప్రభుత్వం ఇవ్వదని శ్రీ వెంకట్రావుగారు ప్రకటిస్తున్నారు. ప్రభుత్వం చెయ్యదలిచింది మంటే సాగుచేసే రైతుకు స్థిరమైన పొలాలు లభించేవిధంగా శాసనం చెయ్యడం మాత్రమే స్వయం సాయ కూలీలకుకూడా స్థిరమైన కూలి నిర్ణయించబడుతుంది. పట్టాదార్ల ఆస్తులు చేతులు మారవు. సాగుచేసేవారికి కొన్ని సౌకర్యాలు మాత్రం ఇవ్వబడతాయి.

ప్రభుత్వ గృహనిర్మాణ విధానం

మదరాసు, మే 8 మదరాసు ప్రభుత్వంవారి గృహనిర్మాణ విధానంలో పాల్గొనదలచిన దరఖాస్తులు మదరాసులో మూడు ప్రాంతాలవారి సభ్యులు కూడిన ఈ నెల 16, 17, 18 తేదీలందు జరుపుటకు నిశ్చయించిరి. ఎ. బి. సి. తరగతులలో 1000 యిండ్లుమాత్రం నగరంలో 1948 మార్చిలోగా కట్టుటకు ప్రభుత్వంవారు ఏర్పాటుచేయగ, వాటికి 5000 దరఖాస్తులు వచ్చినవని మంత్రి తాళుగారు, యీ స్కీము వివరాలను నిన్న రిజిస్ట్రారు జే. సి. రాయనుగారితో చర్చించిరి.

నిషేధోద్యోగుల ట్రెయినింగు స్కూలు

మద్యనిషేధం అమలు జరుపుటకు పోలీసు ఉద్యోగుల ట్రెయినింగు స్కూలు బళ్లారి జిల్లాలో ధరవుమలందు జూలై 1 వ తేదీన ప్రారంభమవును 67 గురు సబ్ ఇన్‌స్పెక్టర్లకు, కొద్దిమంది కానిస్టేబులకు శిక్షణ యొసంగబడును నెల్లూరు గుంటూరు తిరుచునాపల్లి మధురలందు మద్య నిషేధకార్యం పోలీసువారికి ఒప్పగించబడును.

గౌ॥ శ్రీ కళా వెంకట్రావుగారు

మదరాసు, మే 8. గౌ॥ శ్రీ కళా వెంకట్రావుగారు, డా॥ రాజేంద్రప్రసాదుగారు యీ వూరు వచ్చినప్పుడే, తమ స్వంత జిల్లాయగు తూర్పు గోదావరికి బోయివచ్చి, నెలాఖరున కరీంనగరపూరు జిల్లాకు వస్తారు.

ఆంధ్రమోటారు కాంగ్రెస్

పి. రామకోటయ్యగారు, వై. రామబ్రహ్మం, ఖాదరుమొహిద్దీనుగార్లు మరికొందరు ఆంధ్రరాష్ట్ర మోటారు యూనియనుల కాంగ్రెసు తరఫున, మోటారు శాఖ మంత్రి దానియలు తానుగారి వద్దకు రాయబారంవచ్చి ప్యాసింజరులకు రెండు మైలుకి అరణాకంటే 0-0 9 వంతు పెంచుమనియు, పెట్రోలుపన్ను తగ్గించమనియు, రీజియనల్ ట్రాంసుపోర్టుకమిటీయందు ఎక్కువ ప్రాతినిధ్యం యిమ్మనియు కోరుదును, విన్నపమును దాఖలుచేసిరి.

కొత్త బస్సులు

మదరాసులో ప్రభుత్వంవారి క్రొత్త బస్సులు మరో 20 యీ నెలాఖరునుండి నడుచును. మండపంనుండి సాంతోము బీచిమీదుగా పారిసు కార్నరుకి రెండు బస్సులు వచ్చే సోమవారంనుండి నడుచును.

మోటారు సర్వీసులు ప్రభుత్వంవారు వశపరచుకొనుటగూర్చి విచారించు మంత్రివర్గ ఉపసంఘసభ నేడు (8 నే) జరిగెను ప్రధాని భక్తవత్సలం, మాధవ మీనన్, [illegible] తెలుసుగార్లు పాల్గొనిరి

కావలెను

ఒక పెద్ద యూనియన్ ఫరంకు హిందుస్థానీలో గాని, ఉర్దూలోగాని ధారాళమైన విజ్ఞానముకలిగి తెలుగు మాట్లాడగల ఉత్సాహవంతుడు సేల్సుమెన్ కావలయును. 25, 31 ఏండ్లమధ్య వయసులో వుండవలెను. ఎస్ ఎస్. ఎల్ సి. ప్యాసై యుండాలి రు. 500/-లు నగదు ధరావతు కట్టగలిగి, హైదరాబాదు సంస్థానంలో ఎక్కడనైనా పనిచేయుటకు యిష్టపడి వుండాలి. జీతం రు. 60/-లు డియర్‌నెస్ అలవెన్సు రు 15/-లు- యివ్వబడును. ముందు ముందు మంచి అభివృద్ధివుంటుంది. స్వదస్తూరీలో, యోగ్యతాపత్రికల నకళ్లతో గూడా దరఖాస్తు చేయండి బాక్సు నెం 883 C/o ఆంధ్రపత్రిక, మదరాసు.

శాక్రైన్ టాబ్లెట్లు
"ఎస్టీబ్రాండ్"

మా క్రొత్త మెషినరీ, తాజా సరకులు, రాకడంతో ½ గ్రెయిను తూకం కలిగిన 100, 200, 500, 10,000 మాత్రలు కలిగిన సీసాలలో టాబ్లెట్లు సప్లయి చేయగల పరిస్థితిలో వున్నాము. ఇకనుంచి ఎట్టి ఆటంకాలూ లేకుండా మా రెగ్యులర్ ఖాతాదార్లకు సప్లయిచేయగలము.

మీ ఎంక్వైరీలను పంపుడు.

TABLETS LTD.,
POST BOX NO 67,
MADRAS

బజారులో నొరిశే అన్నిటికన్నా నాణ్యములోను, మన్నికలోనూ ఉత్తమమైనవి. అమరశాల అభిరుచులకు తగిన డిజైనులు. ప్రతినిధులు లేని ప్రదేశములలో ఏజెంట్లు, స్టాకిస్టులు కావలెను. వరకులకు, పదిత్రమైన ఉచిత రేటులనుకు వ్రాయండి వారికి వ్రాయుడు:
N. KRISHNAPPAIA & Co.,
Kadri Road, MANGALORE. S.I.

ఆమె సదా ఆరోగ్యవంతురాలై మిసమిసలాడుచు మనోహరముగ నుండును

సులువైన యీ చిన్నమార్గాన్ని అనుసరిస్తే తీవ్రశక్తి, శరీరశోభ, సౌందర్యము, మొదలగు వన్నీ మీ సొమ్మే. కేవలము వనస్పతి సంబంధమైన యీ 'బైల్‌బీన్సు' విలేచనమందును విడువకుండా పుచ్చుకుంటే, నిత్యసుఖశ్రీవికాసం, మంచి జీర్ణశక్తి, స్వచ్ఛమైన రక్తస్రావం వల్ల దేహము లోపలి ఆరోగ్యము పెంపొందును.

కోల్పోయిన శక్తిని సంపాదించుటకు, ఆరోగ్యాన్ని, ఆకారసౌష్ఠవాన్ని, కాపాడుకొనుటకు మీకు కావలసింది 'బైలుబీన్సు' అని ఎల్లపుడు జ్ఞాపకముంచుకొనుడు.

కేవలము వనస్పతి సంబంధమయిన

బైల్ బీన్సు

BILE BEANS

ప్రతిరోజు పడుకొనబోయేముందు సేవించుము.

BOERICKE & TAFEL'S
(America)
హోమియోపతిక్, బయోకెమిక్
ఔషధములు - పుస్తకములకు.
డైరెక్టు యింపోర్టర్లు:
రామకృష్ణ హోమియో స్టోర్సు, బెజవాడ.



గవర్నమెంట్ ఆఫ్ ఇండియా
ముఖ్య ప్రకటన

డిస్పోజల్స్ పక్షం బులెటిన్

1947 సంవత్సరం ఏప్రిలు 2-వ తేదీన ప్రకటితమైన డైరెక్టరేట్-జనరల్ ఆఫ్ డిస్పోజల్స్‌వారి వాలుగవ కేట్లాగు నెం. యం యం హెచ్-ఇదే ఆదివారంనాడు ఆఖరు కేట్లాగు అవుతుంది. దానికి బదులు 1947 మే నెలలో డిస్పోజల్స్ పక్షం బులెటిన్ ఒకటి ప్రకటించబడుతుంది. వివరమైన తేదీ కొంతకాలం తరువాత ప్రకటించబడుతుంది.

డిస్పోజల్స్ పక్షం బులెటిన్‌లో ఉండే విషయాలు

1. పెండర్లు బహిరంగంగా తెరచి, ఉదహరించబడిన టెండర్లధరకు సైన నిర్ణీతధర పెట్టినవారికి విక్రయించబడే మిగులు వస్తువుల పట్టికలు.
2. మొత్తం రాశిలో నిర్ణీతరకాలయొక్క, వివిధ పరిమాణాలయొక్క ముఖ్యమైన వేలం అమ్మకాలకు, ప్రత్యేక అమ్మకాలకు సంబంధించిన ప్రకటన.
3. అమ్మకపు నియమములు, పెండర్ల పద్ధతి, పెండర్లకు ఆళు తేది.
4. మిగులు నిల్వలను కొనదలచినవారు తెలుసుకొనవలసిన ఇతర భోగట్టా.

దీరకు నోటు

డిస్పోజల్స్ పక్షం బులెటిన్ పట్టికలో రిజిస్టరు చేయబడిన చందాదారులకు న్యూఢిల్లీలోని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ డిస్పోజల్స్‌వారి హెడ్ క్వార్టర్సు నుంచి పంపరా చెయ్యబడుతుంది.

అంతేగాక, కొద్దిప్రతులు న్యూఢిల్లీ బొంబే, కలకత్తా, లాహోరు, కాన్పూరు, మద్రాసు, కరాచీలలోని డైరెక్టరేట్-జనరల్ ఆఫ్ డిస్పోజల్స్‌వారి ఆఫీసులన్నిటిలోను అమ్మబడుతవి.

చందా వివరాలు ఆరు నెలలకు రు. 5 లు. ఈ మొత్తాన్ని ముందుగానే మని ఆర్డరు లేక పోస్టల్ ఆర్డర్ రూపముగా పంపవలెను. చెక్కులుగాని, పోస్టేజి స్టాంపులుగాని అంగీకరించబడవు. స్థానికంగా అమ్మబడే ప్రతి 1-కి ఖరీదు రు. 0-8-0.

ప్రతి పంచిక పరిమితమైన కాపీలుమాత్రమే ముద్రించబడుతవి. అందువల్ల, చందాదారులు కానివారు రందరు క్రింది కూపనును ఇంగ్లీషులో పూర్తిచేసి, అక్కడ ఉదహరించబడిన చిరునామునకు పంపవలెను.

ఏదయినా కంపెనికిగాని, వ్యాపార సంస్థకుగాని సంబంధించి ఉంటే, దానిపేరు ఉదహరించటం చాలా ముఖ్యం. ట్రేడ్ అసోసియేషన్‌లలో మెంబర్లుగా ఉన్న కంపెనీలకు చందా విషయంలో వినియోగం లేదు.

COUPON

CUT HERE ..... CUT HERE

The Publicity Officer,
Directorate-General of Disposals,
Shahjahan Road, NEW DELHI.

Please enrol me as a subscriber for the Disposals Fortnightly Bulletin. Money Order No ————has been sent to you separately/Postal Order for Rs. 5/- is enclosed herewith, being my subscription for six months.

Name (in Block letters) .....
Representing Firms .....
Address (in Block letters) .....
Town (in Block letters) .....
Name of Trade Association or Chamber of Commerce .....

CUT HERE

Issued by Directorate-General of Disposals, Industries and Supplies Department, New Delhi